కార్మిక లోకం

మాసపత్రిక

సంచిక : 05 సంపుటి : 28 మే - 2015 రూ. 7/-

కార్మిక వర్గానికి ద్రోహం

కార్పొరేట్లతో స్నేహం

డ్రైవర్లకు మరణశాసనంగా మారిన ట్రాన్స్‌పోర్టు బిల్లుపై నిరసన

విజయవాడలో డివి కృష్ణ

విజయవాడలో ప్రదర్శన

తూర్పు గోదావరిలో ప్రదర్శన

ఒంగోలులో నిలిచిపోయిన లారీలు

తిరుపతి నగర కమిటి ఆధ్వర్యంలో ప్రదర్శన

నెల్లూరులో రోడ్ రవాణా బిల్లుపై మాట్లాడుతున్న ఆర్. లక్ష్మయ్య



విశాఖపట్నంలో మానవహారం



నాయకులతో వాగ్వాదానికి దిగిన పోలీసులు

మే - 2015

కార్మిక లోకం

సి.ఐ.టి.యు. ఆంధ్రప్రదేశ్ కమిటీ మాసపత్రిక

సంపుటి : 28
సంచిక : 5
విడి ప్రతి వెల : రూ. 7/-
సం॥ చందా : రూ. 75/-

విషయసూచిక

సంపాదకీయం ---------------------- 3
ఈ మాసం కవిత ------------------- 5
డాక్టర్... డాక్టర్ --------------------- 6
కవర్ పేజీ కథనం -------------------- 7
రాష్ట్ర ప్రభుత్వ చట్ట సవరణలు -------- 10
అంతర్జాతీయం -------------------- 12
ఇరుగు - పొరుగు ----------------- 13
జాతీయం ------------------------ 14
సామాజిక న్యాయం --------------- 15
ఈ మాసం పోరాటం --------------- 16
మధ్య పేజీ ----------------------- 18
మథనం ------------------------- 19
ఇది కథ కాదు -------------------- 28
ఈ మాసం పోరాటం (ఇ.ఎస్.ఐ. ద్వారా
ప్రయోజనాలు పొందడం ఎలా ? ----- 30
సినిమా సమీక్ష -------------------- 34

అడ్రస్ : నండూరి ప్రసాదరావు భవన్, 24-24-14,
రజకవీధి, దుర్గాపురం, విజయవాడ-3
సెల్ : 9490300371- 0866-2442988

ఇ.నెం. 1-7-139/44, ఎన్.వి.బి.స్మారక కేంద్రం,
ఎస్.ఆర్.కె.నగర్, రిసాలగడ్డ, జమీస్తాన్‌పూర్,
ముషీరాబాద్, హైదరాబాద్-20.
ఫోన్ : 27612474, ఫ్యాక్స్ : 27646565

మేనేజర్ : **పి. రోజా**

ఎడిటోరియల్ బోర్డు :
ఎస్. పుణ్యవతి, పి. అజయ్ కుమార్, అజశర్మ, ఉష, ఎ. రఘునాథరెడ్డి

ఎడిటర్ : కారుసాల శ్రీనివాసరావు

ఏజెంట్లకు, చందాదారులకు విజ్ఞప్తి

కొత్త చందాలు చేర్పించడం నిరంతరం జరగాలి. పాత ఏజెన్సీల పునరుద్ధరణ కోసం పత్రికపై వచ్చే లేబుల్‌ను గమనించండి. ఎప్పటికి మీ చందా పూర్తవుతుందో దానిపై వుంటుంది. మీరు పంపే డబ్బు యూనియన్ బ్యాంకు అకౌంట్ నంబర్ 448802010000833కు పంపగలరు. అడ్రస్ వివరాలు కార్మికలోకం ఈమెయిల్ కు పంపండి.

-మేనేజర్

సంపాదకీయం

దోపిడీపై తిరుగుబాటు తప్పదు

పొద్దు పొడిచినప్పటినుండి పొద్దువాలేదాకా ఎద్దులా పని చేసి, యంత్రంభూతాల కోరలుతోమి, సంపన్నుల బొక్కసాలు నింపండి. ఇది "శ్రామికుడికి ప్రారంభదశలో పారిశ్రామిక విప్లవం ఇచ్చిన వరం". స్త్రీ, పురుష వివక్షత లేదు. వయస్సుకు పరిగణన లేదు. ప్రతి కష్టజీవి అస్థీ, చర్మం కరిగించి, చెమటా, రక్తం దారబోసి పారిశ్రామిక ప్రభువుల బొక్కసాలు నింపాలి. శ్రమ శక్తి అవసరం గనుక, శ్రమజీవి బ్రతకాలి. బ్రతుకేందుకు కేవలం కండ్లలో వూపిరి పెట్టుకొని బతకడమే బతుకు సుమా - అవసరమైన కూలీతో కట్టివేశారు అతని శరీరాన్ని. మనసు, మాట, చేత యజమానుల సేవకే అంకితం కావాలని ధర్మపన్నాలు చెప్పారు. కాని మానవుడు నిర్జీవమైన యంత్రం కాదు. యంత్రమే తన తిప్పలకు మూలమనుకొని ధ్వంసం చేశాడు వాటిని కొన్నాళ్ళు. అనుభవం అది తప్పని రుజువుచేసింది. యంత్రాలను కాక, వాటి యాజమాన్య పద్ధతిని దెబ్బతీయాలని నేర్చుకున్నాడు. ఆ యాజమాన్యాలకు ఎదురుతిరిగాడు. అణగదొక్కేందుకు యజమాని గూండాల గండ్రగొడ్డళ్ళ ప్రయోగించాడు. ఎదిరించాడు శ్రమజీవి. పనినుండి తొలగించి ఆకలితో నకనకలాడి, లొంగిపోవాలని మరో ఎత్తు ప్రయోగించాడు యజమాని. ప్రతిరోజూ కొంచెం కొంచెం చచ్చేదానికన్నా, పోరాడుతూ ఆకలితో చావడమే మేలనుకున్నాడు కష్టజీవి.

ధర్మపన్నాలు, మతబోధలు కష్టజీవి తిరుగుబాటును ఆపలేకపోయాయి. యజమానులు ఒకొక్కరుగా శ్రమజీవుల సంఘటిత శక్తిని ఎదిరించలేకపోయారు. వారి రక్షనకు ఏర్పడిన అంగనిర్మాణం. ప్రభుత్వము, పోలీసులు, చట్టాలు, కోర్టులు, జైళ్ళు. అన్నీ రంగంలోకి వచ్చాయి. ఈ దోపిడి వ్యవస్థను కాపాడేందుకు. తన బాధలకు యంత్రం కారణం కాదని తెలుసుకున్నట్లే, తన పోరాటం కేవలం యజమానులకు వ్యతిరేకంగా మాత్రమే సాగిస్తే చాలదని గూడా కార్మికుడు తన అనుభవంలోనే నేర్చుకున్నాడు. యాజమాన్య వ్యవస్థను దానిని కాపాడే సామాజిక వ్యవస్థను గూడా అంతం చేస్తే తప్ప తనకు విముక్తి లేదని భావించాడు.

ఆ భావన యొక్క వాగ్రూపమే మేడే.. ఆ చైతన్యపు ప్రతి రూపమే మేడే పోరాటాలు.. అందుకే ఎనిమిది గంటల పని కావాలనడమే గాదు పెట్టుబడీదారీ విధానానికి గోరికట్టడం తమ లక్ష్యంగా ఆనాడే కార్మికవర్గం ప్రకటించింది. వేతన బానిసత్వం వేసే కనిపించని శృంఖలాలను, ఆ వ్యవస్థను రద్దు చేయడం ద్వారానే బద్దలు కొట్టుకోవాలని ఆనాడే శపథం పూనారు. ఆ శపథపు సిద్ధాంతరూపమే సోషలిజం. ఏ ఖండంలో వున్నా, ఏ రంగువాడైనా, లింగభేధంతో సంబంధం లేకుండా, ఏ మతాన్ని ఆరాధించినా , ఏ కులంతో పుట్టినా శ్రమజీవులంతా ఒక టేనని చాటారు. అందరి బాధలకు సామాన్య కారణం దోపిడీ వ్యవస్థ. దానిని తొలగించడం సమిష్టి లక్ష్యం అన్నారు.

ఈ లక్ష్య సాధనకు ఎందరో ఎన్నో అనుపమాన త్యాగాలు చేశారు. హే మార్కెట్ వీరులు ఈ దిశలో నాందీవాచకం పలికారు. ఆనాటి నుండి ఈ నాటివరకు వివిధ రూపాలలో సాగిన కార్మికవర్గ పోరాటాలలో ఎందరో, ఎన్నో విధాల త్యాగాలు చేశారు. వారి భావాలకు వారసులం మనం. వారి త్యాగాలకు వారసులం మనం. ఆనాడే ఏర్పర్చిన లక్ష్యానికి అంకితమైన సైనికులం మనం అందుకే త్యాగులకు జోహర్లు చెపుదాం. వారు ఏర్పర్చిన సాంప్రదాయాలకు స్వాగతం చెపుదాం. వారు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించి తీరుతామని శపథం పడదాం. ఇదే మేడే సందర్భంగా మేడే అమరవీరులకి మనం ఇచ్చే నివాళి.


DON'T LOOK AT HIS TEETH...
I'M TELLING YOU...
HE'S VERY FRIENDLY...
LAND BILL

బొమ్మలు చెప్పిన కథ


కంగ్రాచులేషన్స్..
కంగ్రాచులేషన్స్...
ఇండియా


ఉగాది పంచాంగ శ్రవణం

NEPAL


ఏ.పి. రాజధాని
తాత్కాలిక కార్యాలయాలు ఏర్పాటు చేసుకొని రాజధానికి వెళ్దాం- బాబు
మన దగ్గరున్న బడ్జెట్‌తో ఇలా టెంట్లు మాత్రమే ఏర్పాటు చేయగలిగాం.. సార్!!


కేంద్రం
హామీలు
నిధులు
కేంద్రం సహకరించాల్సిందే.. నెలాఖరులోగా 2 వేల కోట్లు టార్గెట్.. -బాబు
అసలు తక్కువలా ఉంది.. సార్!!


తుళ్ళూరు
రాజధాని
రాజధాని భూమి పూజకు ముడిపడని ముహూర్తాలు...


కైరో లాగా మన రాజధాని


ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీగా బి.జె.పి


మంత్రుల పనితీరుపై మోదీ నిఘా


పదినెలల పాలన పై సమీక్ష- బి.జె.పి
ఇంకా ఏం చెయ్యాలో ఆలోచించండి..!!

ఏ.పి.లో ఏప్రిల్‌లో వచ్చిందా...?!

చందమామలా కాళ్ళకు కడియాలు
నెలవంకలా ముక్కుపోగులు
మసకబారిన మబ్బుల్లా
మాసిన తల వెంట్రుకలు

వెలసిపోని నల్ల బంగారం ఛాయ
జడలో ఎర్రమందార పుష్పం
బాటలు పారాగాన్‌లు తాకని
దృఢమైన పాదాలు
కాళ్ళకు అంటిన ఇసుక రేణువులు

పొరానై పద పద మంటుంటే
అరుణ శోభిత చీరకట్టి
నోటిలో చుట్టబెట్టి
సంకలో చంటిబిడ్డ
చేతిలో ఎర్రజెండా పట్టి
ఎర్ర గుడ్డ తలకు చుట్టి

సముద్రపు హోరు డప్పులజోరు
అన్యాయాన్ని ఎదిరించే వేటగాళ్ళ వలె
జనారన్యములో ర్యాలి
అరకువేలి పర్యంతం
ఎర్రపూల తోటలా
అరుణపతాకపు వనమూలా

ఆకాశము ఎర్రబావుటాల
నీలి వర్ణపు నీరధి
ఎర్ర కోకను అలంకరించినట్లు
అలలన్ని ఎర్రసైన్యమై
కెరటాలన్ని అరుణ పతాకాలపై

సముద్రానికి ఎర్రటి రంగద్దినట్లు
హుద్ హుద్ (హుధూద్) వలలో చిక్కిన వైజాగ్
ఎర్రదండు మీకు అండ అన్నట్లూ
ఎర్ర సిందువు తల్లి ఒడిలో
రక్త రత్నాకరుని రక్షణలో

ప్రచండ గాలుల గుండులై
పడమటి గాలులు పదునెక్కిస్తుంటే
కడలి కను సన్నల నడుమ
సభ శోయగాలు ఉపన్యాసాల ఉరుములు

ప్రజా నాదులు ఉప్పొంగుటుంటే ఇది-
కార్మికుని కనురెప్పల్లా
కర్షకుని కాంతి రేఖల్లా
అభాగ్యుని అన్నం గిన్నెల్లా
దోపిడికి పిడుగుల్లా
సముద్రములో నీరు ఆవిరైనా

ఉధ్యమ వుధృతి ఆగదన్నట్లు
జన హృదయాలలో రేపటి అరుణోదయంల్లా
తూర్పు సింధూర తుణీరంల్లా
కారం ముద్దలే కాంతి రేకల్లా
రష్యా అక్టోబరు విప్లవము

ఆంధ్రాలో ఏప్రిల్లో వచ్చిందా.....

(19.04.2015 సిపిఐ(యం)
అఖిలభారత మహాసభలను చూసి స్పందించి వ్రాసినది)

చొప్పర బాల కోటయ్య, రీసెర్చ్ స్కాలర్ (ఎఫ్.డి.ఐ)
ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.
సెల్ : 9441996119
Email : choppara66@gmail.com

పచ్చి కూరగాయల పానీయం ఎంతో మంచిది

ఆరోగ్యానికి సంబంధించి ఏం మాట్లాడుకున్నా అందులో మాంసాహారం కంటే శాకాహారానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. కూరగాయలను ఉడికించి తినటం కంటే పచ్చిగా తినటం మరింత మేలని ఇప్పటికే చాలామంది ఆహార, ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు పచ్చికూరగాయలను జ్యూస్‌లుగా తీసుకోవటం ద్వారా మరింత ఎక్కువ ప్రయోజనాన్ని పొందవచ్చని పరిశోధనల్లో తేలింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి)కి చెందిన శాస్త్రవేత్తలు పచ్చి కూరగాయలతోనూ, ఉడికించిన వాటితోనూ తయారైన జ్యూస్‌లను పోల్చిచూసి ఈ విషయాన్ని తేల్చారు. ఈ రెండు రూపాల కూరగాయల్లో ఉన్న గ్లూకోజ్ నిల్వలు, శరీరంలోంచి విషపదార్థాలను తొలగించడంలో వాటి సామర్థ్యం ఈ రెండు అంశాలను పరిగణనలోకి తీసుకుని చూసినపుడు పచ్చి కూరగాయలతో తయారుచేసిన జ్యూస్‌లు మరింత మేలుచేస్తాయని తేలింది. ఉడికించిన కూరగాయలను తీసుకున్నపుడు అవి ముందుగానే కొంత జీర్ణస్థాయికి చేరతాయి. కాబట్టి మన జీర్ణవ్యవస్థ వాటిని తేలిగ్గా అరిగించేస్తుంది. పచ్చివాటితో పోలిస్తే ఉడికించిన వాటినుండి మనకు ఎక్కువ కేలరీలు అందుతాయి. ఇది బరువు పెరగడానికి కారణమవుతుందని ఐఐసిటిలో ప్రధాన శాస్త్రవేత్తగా



ఉన్న డాక్టర్ అశోక్ కుమార్ తివారీ అంటున్నారు. ఎక్కువ శారీరక శ్రమలేని ప్రస్తుత జీవన శైలితో పాటు, ఉడకబెట్టిన కూరగాయలను తీసుకుంటే ఎక్కువ కేలరీలు శరీరంలో చేరి మరింత త్వరగా బరువు పెరుగుతామని, అదే పచ్చి కూరగాయల జ్యూస్ అయితే, అంత త్వరగా జీర్ణం కాకపోవటంతో తక్కువ కేలరీలు శరీరానికి అందుతాయని ఆయన చెబుతున్నారు. అలాగే పచ్చికూరగాయలనుండి మన శరీరానికి కావలసిన శక్తి నిలకడగా లభిస్తుందని, భోజనానికి ముందు వీటితో చేసిన సలాడ్లు కానీ జ్యూస్‌లు కానీ తీసుకోవటం మంచిదని అశోక్ కుమార్ చెబుతున్నారు. పచ్చికూరగాయలతో ఒబేసిటి, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు సైతం తగ్గుతాయని ఆయన అంటున్నారు.

కొబ్బరి నీళ్ళు ప్రయోజనాలనేకం !

వేసవికాలంలో ఎండలు మండుతుంటాయి, శరీరంలో నీరు అంతా చెమట రూపంలో మాయం అవుతుంటుంది. తద్వారా డీహైడ్రేషన్‌కు గురి అవ్వడం, చర్మం పొడిబారడం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. వేసవిలో కొబ్బరి నీళ్ళను తీసుకోవడం వెనుక అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

కొబ్బరి నీళ్ళలో అనేక న్యూట్రీషియన్స్ ఉన్నాయి. జింక్, మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం, సోడియం వంటి పోషకాలు ఈ నీళ్ళలో పుష్కలంగా లభిస్తాయి. వేసవిలో దాహార్తిని తీర్చడమే కాదు, ఇది మన శరీరానికి అవసరం అయ్యే తేమను కూడా అందిస్తుంది. క్యాలరీలు



తగ్గించుకోవాలని కోరుకునే వారు కొబ్బరి నీళ్ళను తాగితే ప్రయోజనం ఉంటుంది. కొబ్బరినీళ్ళు వ్యాధినిరోధకతను పెంపొందించిడమేకాక, కొన్ని హానికరమైన మైక్రో ఆర్గాన్స్‌ను శరీరం నుండి తొలగిస్తుందని కొన్ని పరిశోధనలు నిర్ధారించాయి. అందువల్ల కొబ్బరినీళ్ళు ఆరోగ్యానికి అన్నిరకాలుగా సహాయపడుతుందని పరిశోధకులు అంటున్నారు. శరీరంలోని ద్రవాలు కోల్పోయి డీహైడ్రేషన్‌కు గురయ్యే సమయంలో కొబ్బరి నీళ్ళు ఎంతగానో ఉపయోగపడతాయి. అంతేకాదు ఈ నీళ్ళు యూరినరీ ట్రాక్ సిస్టమ్‌ను చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే డ్యూరియాటిక్ లక్షణాలు కిడ్నీ స్టోన్స్ ను నివారించడంలో సహాయంపడతాయి. కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల కలిగే ప్రయోజనాల్లో ఇది ప్రథమంగా చెప్పవచ్చు. శరీరంలో పిహెచ్ బ్యాలెన్స్ చేస్తుంది . కొబ్బరి నీళ్ళు త్రాగడం వల్ల అజీర్తిని మరియు మలబద్ధకాన్ని నివారిస్తుంది. కోకనట్ వాటర్ లో కొవ్వు పరిమాణాన్ని, రక్తపోటును నియంత్రించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. దాహం ఎక్కువగా ఉన్నప్పుడు కెఫిన్ ఉన్న డ్రింక్స్ త్రాగడం ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి హెల్తీ, నేచురల్ ప్రత్యామ్నాయాలను వెతికేటప్పుడు కొబ్బరినీళు ్ళ మొదట వరుసలో ఉంటాయి. శరీరంలోని వేడిని తగ్గించి చల్లదనాన్ని అందిస్తాయి. వేసవి కాలంలో శీతలపానీయంగా కొబ్బరినీళ్ళను పరిగణించవచ్చు. ఇది మీ దాహాన్ని తీర్చడం మాత్రమే కాదు, ఆరోగాన్ని కూడా కాపాడుతుంది. అంతేకాదు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే ఈ అమూల్యమైన పానీయాన్ని ఆస్వాదించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉంది.

కవర్ పేజి కథనం

కోపం వస్తే కాల్చేస్తాం...
నోరెత్తితే తీసేస్తాం.... ఖబడ్దార్

రాష్ట్రంలో చంద్రబాబు పాలన సాగుతున్న తీరు ఇది. పేరుకు ప్రజాస్వామ్యం. కాని అడుగడుగునా నియంతృత్వం. ప్రజలు నాకు ఓటు వేశారు. నా ఇష్టం వచ్చినట్లు చేస్తాను అని మూర్తీభవించిన అహంకారంతో ముఖ్యమంత్రి గారు సాగిస్తున్న ఏక పక్షపాలన తీరు ఇది.

కోపం వస్తే కాల్చేస్తాం...

శేషాచలం కొండల్లో కొందరు స్మగ్లర్లు ఎర్రచందనం దుంగలను అక్రమంగా స్మగ్లింగ్ చేస్తున్నారని ప్రభుత్వం చెబుతున్న విషయాన్ని మాటవరుసకు అంగీకరించినా, ఆ పేరుతో 20 మంది మనుషుల్ని అదీ నిరుపేద గిరిజనుల్ని, పొట్టకూటి కోసం ఎక్కడ పని దొరికితే అక్కడ పనిచేసి కుటుంబాన్ని పోషించుకొనే వారిని దారిలో పట్టుకొనిపోయి చెట్లకు కట్టి కాల్చివేయటం మానవత్వం వున్న ఏ మనిషి చేయడు. భారత శిక్షాస్మృతిలో ఇలాంటి నేరాలే కాదు, ఇంతకంటే పెద్దవైన ఏనేరాన్నైనా విచారించి శిక్షించేందుకు అవసరమైన ఏర్పాటు వున్నది. పాకిస్తాన్ నుండి మన దేశంలోకి చొరబడి బొంబాయిలో కల్లోలం సృష్టించిన కసబ్‌లాంటి వాన్ని విచారించి శిక్షించటానికి భారత ప్రభుత్వం అవలంభించిన పద్ధతిని ప్రపంచంలోని అనేక దేశాలు హర్షించాయి. అయితే చంద్రబాబు గారికి అంత ఓపిక లేదు. తాను చెప్పినా వినడం లేదు కాబట్టి పట్టుకొచ్చి కాల్చివేయటమే సరియైన విధానమని ఆయన భావిస్తున్నాడు.

నోరెత్తితే తీసేస్తాం..

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా మహిళలను ఉద్దేశించి వారు ఆత్మగౌరవంతో అభివృద్ధి కావాలని మహిళా సాధికారత సాధించాలని తదితర అంశాలపై ఉపన్యసించటానికి బాబు గారు నెల్లూరు వెళ్లారు. ఆయన సభలో వుండగా కొందరు అంగన్‌వాడీ కార్యకర్తలు తాము అర్ధాకలితో బతుకుతున్నామని తమ వేతనాలు పెంచాలని, ప్లేకార్డులు చూపించి నినాదలిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా, ఈ మేరకు మహిళలు నిరసన తెలపటం చంద్రబాబు సహించలేదు. అక్కడున్న కలెక్టర్‌తో వారందరిని ఉద్యోగాలనుంచి తొలగించమని ఆదేశించారు. చెప్పే వ్యక్తి విచక్షణ కోల్పోయి వుండవచ్చు. వినే అధికారుల బుద్ధికి ఏమైందో తెలియదు. ఐఏఎస్ అధికారులుగా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొని చట్టాన్ని అమలు చేయాల్సిన వారే 'జోహుకుం' గుమాస్తాలుగా మారారు. ఒక ఉద్యోగిపై తొలగింపులాంటి శిక్ష విధించాలంటే ముందుగా విచారణ జరిపి నేరాన్ని రుజువు చేయాలనే సహజ న్యాయ సూత్రాన్ని తుంగలో తొక్కి 14 మంది అంగన్‌వాడీ యూనియన్ నాయకులను ఉద్యోగాల నుండి తొలగించారు.

ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనకు వస్తే..

రాచరిక వ్యవస్థలో రాజు వస్తున్నాడంటే ఆ ప్రాంతాన్ని శత్రు దుర్భేంద్యంగా మార్చి ప్రత్యర్థులు ఎవ్వరూ లేకుండా చూసే వారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తాను రాజుగా చంద్రబాబు భావించుకుంటున్నాడు. ఆయన ఏ జిల్లా పర్యటనకు వస్తే ఆ జిల్లాలో సిపిఎం పార్టీ, సిఐటియు, అంగన్‌వాడీ, యానిమేటర్లు, ఎవ్వరూ స్వేచ్ఛగా తమ ఇళ్లల్లో వుండటానికి వీల్లేదు. ముందు రోజు నుంచి నాయకులను అదుపులోకి తీసుకోవటం, అర్ధరాత్రి అపరరాత్రి అనకుండా ఎపుడుబడితే అపుడు ఇళ్లను సోదాచేసి భయోత్పాతం సృష్టించటం ఏ చట్ట రిత్యా పోలీసులతో ఈ దౌర్జన్యాన్ని చేయిస్తున్నారో చంద్రబాబు గారు చెప్పాలి.

వలస పాలన కంటే ఘోరం..

దుర్మార్గమైన నియంతృత్వ పాలన సాగించిన బ్రిటిష రాజ్యంలో కూడా ఒక సాంప్రదాయం వుండేది. ఏదైనా ఒక ప్రజాసమస్యపై ప్రజలు ఆందోళన చేస్తే అధికారులు ఆందోళనకారులతో మాట్లాడి వారి అభిప్రాయలు విని సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేసేవారు. శాంతియుతమైన ఆందోళనకు అనుమతి ఇచ్చేవారు. ఆ సాంప్రదాయమే లేకుంటే గాంధీ గారు అన్ని సార్లు సత్యాగ్రహం చేయగలిగేవాడు కాదు. అయితే ప్రస్తుతం మన ముఖ్యమంత్రి గారు కనీసం బ్రిటిషు ప్రభుత్వం పాటించిన ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కూడా గౌరవించే స్థితిలో లేడు.



109 రోజులు ఐకెపి యానిమేటర్లు సుమారు 25 వేల మంది సమ్మె చేస్తే కనీసం పిలిచి మాట్లాడటానికి కూడా ప్రభుత్వం సిద్ధపడలేదు. వారి సమ్మెను అణచివేసేందుకు అన్ని ప్రయత్నాలు చేశారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు 20వేల మంది తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరుతూ సమ్మె చేస్తే సమ్మె విరమిస్తే తప్ప కార్మికులతో మాట్లాడరాదని బెదిరించి వారి సమ్మె విరమించేలా చేశారు. సుమారు లక్ష మంది వున్న అంగన్‌వాడీ కార్యకర్తలు గత ప్రభుత్వం వ్రాతపూర్వకంగా అంగీకరించిన వేతనాలను పెంచాలని ఎన్ని దఫాలు కోరినా ప్రభుత్వంలో స్పందన లేదు. విధిలేక తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తేవాలని చలో అసెంబ్లీ పిలుపునిస్తే కనీసం వారితో మాట్లాడి ఆందోళన విరమించేలా చేయటం కాకుండా మొత్తం పోలీసు బలగాల్ని మోహరింపజేసి, అంగన్‌వాడీ వర్కర్లపై పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించి, ఎక్కడికక్కడ అరెస్టులు చేసి, అంగన్ వాడీ మహిళ దొరకకపోతే ఆమె భర్తను లేదా ఆమె కుటుంబ సభ్యుల్ని పోలీసు స్టేషన్‌లో బలవంతంగా నిర్బంధించి వారి ఆందోళనను అణచివేయ చూశారు. బస్టాండులలో, రెల్వే స్టేషన్‌లలో పోలీసులు మోహరించి సంఘ విద్రోహ శక్తుల్ని పట్టుకున్నట్లుగా ఈ మహిళల పట్ల వ్యవహరించారు. చట్టపరంగా టికెట్లు కొని ప్రయాణం చేస్తున్న వారినీ వదలలేదు. దౌర్జన్యంగా దించివేసి పోలీసు స్టేషన్‌లలో నిర్బంధించారు. మార్చి 17న హైదరాబాదులో పెద్ద ఎత్తున నిర్బంధకాండ సాగింది. రోడ్లపై మహిళల్ని ఈడ్చుకుంటూ వ్యాన్‌లలో వేశారు. వేలాది మందిని అరెస్టు చేశారు. టివిల ప్రత్యక్ష ప్రసారంలో ఈ దుర్మార్గాన్ని వీక్షించిన ప్రజల్లో వ్యతిరేకత వస్తున్నదని గమనించిన చంద్రబాబు గారు అంగన్‌వాడీల వేతనాలు పెంచుతామని అసెంబ్లీలో హామీ ఇచ్చారు. నెలన్నర కావస్తున్నా ఈ హామీ అమలు గురించి అతీగతి లేదు.

ఎన్నికల వాగ్దానాలు గాలికి..

ఎన్నికల ముందు ఊరూరు తిరుగుతూ తాను మారిన మనిషినని తనను గెలిపిస్తే మీ ఇంట్లో పెద్ద జీతగానిలా పనిచేస్తానని చెప్పిన చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రజల్ని, ప్రజా ఉద్యమాన్ని ఎంతగా ఛీత్కరిస్తున్నాడో చూస్తునే వున్నాము. డబ్బున్నవారితో గంటలతరబడి గడుపుతూ ప్రజాసమస్యలపై కనీసం విజ్ఞాపన పత్రాలు తీసుకోవడానికి కూడా ఆయన సిద్ధంగా లేడంటేనే ప్రజలంటే ఆయనకు ఎంత తృణీకారభావమో స్పష్టమవుతోంది. ఇంటికొక ఉద్యోగం ఇస్తామని వాగ్దానం చేసిన ఈ పెద్ద మనిషి అధికారంలోకి వచ్చిన వెంటనే వేలాది మంది ఉపాధి హామీ ఫీల్డు అసిస్టెంట్లును, మరికొన్ని వేల మంది హౌసింగ్ కార్పొరేషన్ వర్క్ ఇన్స్పెక్టర్లను నిర్దాక్షిణ్యంగా ఉద్యోగాల నుండి తొలగించాడు. బాబు వస్తే తమ జాబు పర్మినెంట్ అవుతుందని భావించి తెలుగుదేశం కార్యకర్తలుగా పనిచేసిన వేల మంది కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల భవిష్యత్ ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది. అనేక చోట్ల గ్రామ పంచాయితీలోపనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల్ని, కార్మికుల్ని తొలగించి కాంట్రాక్టర్లకు పారిశుధ్య బాధ్యత అప్పజెప్పాలని చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో 43 శాతం పిఆర్‌సి బెనిఫిట్ ఇచ్చిన తర్వాత తప్పనిసరై ఆంధ్రరాష్ట్రంలో కూడా ఎన్‌జిఓలకు 43 శాతం పిఆర్‌సిలో పెరుగుదల ఇస్తామన్నారు. కానీ, అదే సమయంలో ఆర్‌టిసిలో వేతన సవరణకు మాత్రం ప్రభుత్వం ముందుకు రాకుండా కార్మికులను వేధిస్తోంది.

కార్మిక చట్టాల మార్పులు..

పెట్టుబడిదారులకు తాను నమ్మిన బంటుగా ఉంటూ దేశ, విదేశాలు తిరుగుతూ వారి ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశపు చివరి రోజుల్లో గుట్టు చప్పుడు కాకుండా ఐదు ప్రధాన కార్మిక



చట్టాలను సవరించి కార్మిక హక్కులను కుదించేలా బిల్లుల్ని ఆమోదింప జేశాడు.

వారి ఒత్తిడి మేరకే రాత్రి షిఫ్టులలో మహిళలు పనిచేయాల్సిందేనంటూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. స్వాతంత్ర్యం కంటే ముందునుంచీ కార్మికవర్గం పోరాడి సాధించుకున్న హక్కులు ఒక్క కలం పోటుతో రద్దు చెయ్యాలని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. తన రాష్ట్రంలో కార్మిక ఉద్యమాలను అణచివేసినానని, కారుచౌకగా వారి శ్రమను కొల్లగొట్టవచ్చునని, సహజ వనురులు, మౌలిక వసతులు మీకు అప్పజెపుతానని విదేశీ పెట్టుబడిదారుల ముందు మోకరిల్లడం గమనిస్తే చంద్రబాబు ఎవ్వరికోసం రాజ్య పాలన చేస్తున్నాడో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. రుణమాఫీ పేరిట అంకెల గారిడీ, డ్వాక్రా మహిళలకు పంగనామాలు, పూలింగ్ పేరుతో లక్షల ఎకరాలు రైతుల భూములను లాక్కోవటం, లాంటి చర్యలు చంద్రబాబులో దాగివున్న ప్రజా వ్యతిరేకతను సాక్షాత్కరిస్తున్నాయి.

పోరాటం అనివార్యం..

చరిత్రలో కార్మికులను అణచిపెట్టి పెట్టుబడిదారులకు ఊడిగం చేసిన పాలకులు అనేక మంది అప్రతిష్టపాలై చరిత్ర చెత్తకుప్పల్లో కలిసిపోయారు. చంద్రబాబు అందులో మొదటి వాడు కాదు చివరి వాడు కాదు. కార్మిక వర్గం అణచివేతకు , నిర్బంధానికి గురియైన ప్రతి సందర్భంలోనూ మరింత పట్టుదలతో పోరాడింది తప్ప

పెట్టుబడిదారులకు లొంగిపోలేదు. 8 గంటల పనివిధానం కోసం సాగిన పోరాటంలో అమెరికా పాలకులు ఏడుమంది నాయకుల్ని అన్యాయంగా ఉరి తీయడం ద్వారా లక్షలాది మంది కార్మికుల్ని భయోత్పాతానికి గురిచేసి 8గంటల పనివిధానం కోసం పోరాడకుండా చెయ్యాలనుకున్నారు కానీ, నాయకుల్ని ఉరితీసినంత మాత్రాన కార్మికవర్గం పోరాటం మానుకోదు' అని అమెరికాలో జరిగిన పోరాటాలనే సాక్షంగా మనం చూడవచ్చు. ఆ పోరాటాల్లో చివరకు కార్మికులే జయించారు. 8 గంటల పనివిధానం చట్టబద్దమైన హక్కుగా అమెరికా పాలకులు గుర్తించక తప్పలేదు.

పెట్టుబడిదారుల పక్షపాతిగా వ్యవహరిస్తున్న చంద్రబాబు కూడా కార్మిక చట్టాల సవరణల ద్వారా శ్రామికుల కాళ్లు చేతులు కట్టివేసి బలవంతంగా పనిచేయించాలని ఉవ్విళ్లూరుతున్నాడు. చంద్రబాబు కాదు గదా అతని బాబు వచ్చినా కార్మికులు తలవంచి బానిసత్వాన్ని అంగీకరించరు. తలఎత్తి పోరాడుతారు అనేది నిరూపించాలి. అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మికవర్గం సమైక్యంగా ఉద్యమ బాటలో ముందుకు వచ్చి చంద్రబాబులాంటి పాలకులకు గుణపాఠం చెప్పాల్సి వుంటుంది. చంద్రబాబు ప్రభుత్వం విసిరిన ఈ సవాలును కార్మిక వర్గం స్వీకరించి సమర్థంగా తిప్పికొట్టి చరిత్రను మరోసారి తిరగరాయాలి. ఈ మే దినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికవర్గం ఇందుకు ప్రతిజ్ఞ తీసుకోవాలి. సమరశీల కార్మికవర్గ ఐక్య పోరాటాలే ప్రస్తుత పరిస్థితిలో కార్మికులను కాపాడగలవు. మే దినోత్సవం సందర్భంగా అందుకు ప్రతిజ్ఞ తీసుకొని ఆచరణలో కార్మికవర్గాన్ని ఐక్యం చేద్దాం పాలకవర్గాలను ఎదురిద్దాం.

యం.ఏ.గఫూర్

సిఐటియు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

భారత దేశంలో కొన్ని ముఖ్యమైన	కార్మికచట్టాలు	
1.	కార్మిక నష్టపరిహార చట్టం	1923
2.	కార్మికసంఘాల చట్టం	1926
3.	వేతనాల చెల్లింపు చట్టం	1936
4.	పారిశ్రామిక ఉద్యోగ చట్టం	1946
5.	పారిశ్రామిక వివాదాలచట్టం	1947
6.	కనీసవేతనాల చెల్లింపు చట్టం	1948
7.	ఫ్యాక్టరీ చట్టం	1948
8.	ఇయస్ఐ (కార్మికభీమా)	1948
9.	కార్మిక భవిష్యనిధుల చట్టం	1952
10.	ప్రసూతి ప్రయోజనాల చట్టం	1961
11.	అప్రెంటీస్ చట్టం	1961
12.	మోటారు వాహనాల చట్టం	1961
13.	బోనస్ చెల్లింపు చట్టం	1965
14.	సమానవేతన చట్టం	1976
15.	కాంట్రాక్ట్ కార్మికుల నిషేద చట్టం	1970
16.	గ్రాడ్యుటీ చెల్లింపు చట్టం	1972
17.	సేల్స్ ప్రమోషన్ ఉద్యోగుల చట్టం	1976
18.	బాలకార్మిక నిషేద చట్టం	1986
19.	దుకాణాలు సంస్థల చట్టం	1988
20.	కార్మిక చట్టాలు (మినహయింపులు)	1988

భారతదేశంలో చేసిన కార్మిక చట్టాలన్నీ స్వాతంత్ర్య పోరాటానికి ముందు ఆ తరువాత చేసినవే. సోవియట్ యూనియన్‌లో కార్మికరాజ్యం ఏర్పడిన తరువాత మాత్రమే ఇవి వచ్చాయని అవి అమలులోకి వచ్చిన సంవత్సరాలు చూస్తే మనకు తెలుస్తుంది. అశేషత్యాగాలు, అసమాన పోరాటాలతో సాధించుకున్న ఈ చట్టాలన్నింటి పైనా ఇప్పుడు మోడి, చంద్రబాబు ప్రభుత్వాలు దాడి చేస్తున్నాయి.

పిఎఫ్ చట్టంలోని సవరణలు - కార్మిక లోకానికి మరో హెచ్చరిక

కార్మికుల పిఎఫ్ మొత్తాలను ఊహాజనితమైన షేర్ మార్కెట్‌లో పెట్టుబడులుగా పెట్టాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయించింది. మొత్తంగా కార్మిక లోకం ఈ నిర్ణయం వల్ల తీవ్ర వ్యతిరేకతను వెలిబుచ్చుతున్నప్పటికీ కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సెంట్రల్ ట్రస్టీల బోర్డు చైర్మన్‌గా గత కార్మిక మంత్రులు కార్మిక సంఘాల అభిప్రాయాలను బలపరిచిన విషయాన్ని మనం గుర్తించాలి. ప్రస్తుత కార్మిక శాఖ మంత్రి మాత్రం యజమానుల డిమాండ్‌కు మద్దతిస్తున్నారు, ఈ విపత్కరమైన కొత్త పెట్టుబడి పథకానికి తోడు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ చట్టానికి సవరణలు తీసుకురావాలన్న ప్రతిపాదనలు కూడా వున్నాయి. ఇపిఎఫ్ చట్ట పరిధిని విస్తృతం చేయడాన్ని మినహాయించి కార్మికుల సంఖ్య పరిమితిని తగ్గించే ప్రతిపాదన చేశారు. అలాగే ఇతర అనేక సవరణలు కూడా దేశంలో సామాజిక భద్రతా పథకానికి మృత్యు ఘంటికలు మోగిస్తున్నాయి. కేవలం సేవింగ్ పథకమైన నేషనల్ పెన్షన్ వథకం (ఎన్‌పిఎస్) కు మారేందుకు ఇపిఎఫ్ వినియోగదారులకు అవకాశాలు కూడా ఇస్తున్నారు. ప్రావిడెంట్ ఫండ్‌కు మంచి ఉత్తమ ప్రత్యామ్నాయం ఎన్‌పిఎస్ అంటూ తెరపైకి తెస్తున్నారు. ఈ రకంగా చేయడం ద్వారా ప్రభుత్వం కార్మికులను సామాజిక భద్రతా పథకం నుండి ఎన్‌పిఎస్‌కు మళ్ళించడానికి ప్రయత్నిస్తోంది. చిన్న ఫ్యాక్టరీలను మద్దతిచ్చే పేరుతో ప్రభుత్వం ప్రస్తుతమున్న ప్రయోజనాలను కుదిస్తోంది.

10 నుండి 40మంది కార్మికులు వున్న ఫ్యాక్టరీల్లోని కార్మికులు ఇపిఎఫ్ నుండి చాలా తక్కువ ప్రయోజనాలు పొందుతారు. ప్రస్తుతం 75 శాతం పారిశ్రామిక కార్మికులు ఇటువంటి ఫ్యాక్టరీల నుండి వచ్చినవారే. మొత్తంగా, దేశంలోని ఇపిఎఫ్ పథకంలో తీసుకువస్తున్న మార్పులన్నీ కూడా మార్కెట్ ప్రధాన కేంద్రంగా నయా ఉదారవాద ఆర్థిక విధానాల్లో భాగంగానే చూడాల్సివుంటుంది. ఈ సవరణలను నిరసిస్తూ తమ వాణిని వినిపించాల్సిన అవసరం కార్మిక లోకం ముందుకు వచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వ చట్ట సవరణలు - ప్రమాదాలు

యజమానుల ప్రయోజనాలకోసమే కాంట్రాక్టు లేబర్ చట్ట సవరణ

- వెంకటరెడ్డి, సిఐటియు,
విశాఖ అర్బన్ కమిటీ, అధ్యక్షులు



కాంట్రాక్టు కార్మికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) చట్టం 1970 ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలు/సంస్థల యజమానులకు ప్రయోజనం కల్పిస్తూ రాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్షాల అభ్యంతరాలను త్రోసిరాజుని తనకున్న పశుబలంతో చట్టానికి సవరణలు చేస్తూ బిల్లును ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదం కోసం గవర్నర్‌కు పంపించింది. ఇప్పటి నుండి కాంట్రాక్టు కార్మికుల (క్రమబద్ధీకరణ మరియు రద్దు) (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టం 2015గా పిలవబడుతుంది. చట్టంలో సెక్షన్ 1లో సబ్‌సెక్షన్(4)లో (ఎ)(బి) క్లాజులు ప్రకారం ఏదైనా ఒక సంస్థలో 12నెలల కాలంలో ఏదేని ఒక రోజున 20మంది లేదా అంతకంటే ఎక్కువ మందిని నియమించిన ప్రతి సంస్థకూ ఈ చట్టం వర్తిస్తుందన్నదన్నది పాత చట్టం. కాని నేడు ఈ సంఖ్యను 50మంది అంతకంటే ఎక్కువ మందిగా చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం సవరించింది.

తాటిచెట్టు ఎందుకు ఎక్కావురా అంటే దూడ మేతకు అన్న చందంగా చట్టానికి సవరణ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తే కాంట్రాక్టు కార్మికులను కిరాయికి తీసుకునేటప్పుడు మరియు వస్తువులను సేకరించేటప్పుడు అజమాయిషీ చేయునప్పుడు ప్రధాన యజమానులు ఇబ్బందులు పడుతున్నారని మరియు మరింతమంది కార్మికులకు ఉపాధి కల్పించడానికే 20మంది పరిమితిని 50కి పెంచుతున్నట్టు చెబుతున్నది. ఒక సంస్థలో 20మంది అంతకంటే ఎక్కువమంది ఉన్న వారికే కాంట్రాక్టు లేబర్ చట్టం వర్తిస్తుంది. ఈ చట్టం సవరణ ద్వారా 50మందిలోపు ఉన్న కార్మికులకు ఈ చట్టం వర్తించకుండా పోతుంది. యజమానులకు వెసులుబాటు కల్పించటం కోసం, కార్మిక చట్టాలను కఠినతరం చేయటం ద్వారా స్వదేశీ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించటం కోసం పారిశ్రామిక వేత్తలకు భరోసా కల్పించటానికే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ద్రోహం చేయటానికి పూనుకుంది.

చట్టం లక్ష్యం ఏమిటి? : తాత్కాలికంగా పనులు చేయించుకోడానికి కాంట్రాక్టరు ద్వారా నియమించుకొని పని పూర్తి అయ్యాక వదిలించుకొనే కాంట్రాక్టు కార్మిక విధానాన్ని నియంత్రించటానికి మరియు పర్మినెంటు కార్మికులతో సమానంగా వేతనాలు, సౌకర్యాలు కల్పించటానికి దేశంలో కార్మికవర్గం చేసిన అనేక పోరటాల ఫలితంగా 1970లో ఈ చట్టం రూపొందించబడింది.

సంస్థకు సంబంధించిన పనులు జరిపించుకొనుటకు కాంట్రాక్టరు(గుత్తేదారు) ద్వారా కిరాయికి కుదిరిన కార్మికుని కాంట్రాక్టు కార్మికుడు అని అంటారు. కంట్రాక్టు కార్మిక వ్యవస్థ అంటేనే దోపిడి, పర్మినెంట్ ఉద్యోగులు నియమించుకుంటే ఖర్చు అధికం అవుతుందని నెపంతోనే కాంట్రాక్టు కార్మికులను వినియోగించటం పరిపాటిగా మారింది.

పర్మినెంటు ఉద్యోగులు చేసున్న ఒకే రకమైన స్వభావం కలిగిన పనులు మరియు పని గంటలు చేస్తుండీ, శాశ్వితస్వభావం కలిగిన పనుల్లోను మరియు ఉత్పత్తి విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులను నియమించటం నిషేధం అని సెక్షన్ 10 చెపుతున్నది. అలాంటి వ్యవహారాల్లో కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేస్తూ కార్మికులను క్రమబద్ధీకరించే వీలు కల్పిస్తూ మూల చట్టం సెక్షన్ 10(1)లో పేర్కొంది. అలాంటి కీలక ప్రదేశాల్లో పనులను నిషేధించి క్రమబద్ధీకరించటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వయిజరీ(సలహా) బోర్డులను నియమించాయి. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంట్రాక్టు లేబర్(రెగ్యులేషన్ & అబాలిషన్)అడ్వయిజరీ బోర్డు ఉండేది. అది రాష్ట్రంలో పర్యటించి శాశ్విత స్వభావం ఉన్న చోట్ల కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసిన దాఖలున్నాయి. ఉదా:విశాఖపట్నం కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ కాంటీన్ కాంట్రాక్టు కార్మికులు ఉత్పత్తి విభాగాల్లో, కీలక విభాగాల్లో(కోర్) గుత్తేదారు కార్మికులను నియమించకూడదని రెగ్యులర్ ఉద్యోగులే ఉండాలని చట్టం చెపుతున్నది. కానీ అలాంటి విభాగాల్లోనూ కాంట్రాక్టు కార్మికులను నియమించుకోవచ్చని కాంట్రాక్టు లేబర్(ఆర్&ఎ)చట్టం 1970ని శ్రీ చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వం 2003లో చట్ట సవరణ చేసి కార్మికులను దగా చేసింది. మరలా ఒక అడుగు ముందుకేసి శాశ్విత స్వభావం గల కార్మికులు తమ జీవితంలో రెగ్యులర్ కాకుండా శాశ్వితంగా కాంట్రాక్టు కార్మికులుగానే ఉంచటానికి అడ్వయిజరీ బోర్డు(సలహామండలి)ని రద్దు చేసి చంద్రబాబు ప్రభుత్వం దారుణానికి పూనుకుంది.

కాంట్రాక్టు లేబర్ చట్టం వర్తించినవారికి పిఎఫ్, ఇఎస్ఐ, ఫ్యాక్టరీల చట్టం 1948, వేతనాల చెల్లింపుల చట్టం 1936, కనీసవేతనాల చట్టం 1948, పారిశ్రామిక వివాదాల చట్టం 1947, కార్మిక నష్టపరిహారాల చట్టం 1923లు వర్తిస్తాయి. టిడిపి ప్రభుత్వం నేడు కాంట్రాక్టు లేబర్ చట్టానికి చేసిన సవరణ ద్వారా 50మందిలోపు వున్న సంస్థల్లో కాంట్రాక్టు కార్మికులకు పై చట్టాలు వర్తించకుండా

తక్కువ. అది కూడా చేరేది అతి స్వల్ప జనాభాకే).

4. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్

ఈ చట్టాన్ని 1952లో చేశారు. సామాజిక భద్రతా ఆధారంగా, యిది నిర్బంధ పొదుపు పథకం. ఈ చట్టం జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రానికి తప్ప మిగతా భారతదేశానికంతా వర్తిస్తుంది. జమ్మూ-కాశ్మీర్‌లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని 1961 జూన్ 1న అమలులోకి తీసుకొచ్చింది. మూడు సంవత్సరాలుగా 50 మంది కంటే ఎక్కువగా వుద్యోగంలో వున్న ఆరు ప్రత్యేక పరిశ్రమల్లో యీ చట్టాన్ని మొదట వర్తింప చేశారు. నెలకు 300 రూపాయల వేతనంపై గరిష్ట పరిమితిని అప్పుడు విధించారు. ప్రస్తుతం, చట్టంలోని షెడ్యూల్1లో పేర్కొన్న 177 ప్రత్యేక పరిశ్రమలు, సంస్థలకు అన్వయింపచేయడమైంది. 1.10.1994 నుండి గరిష్ట పరిమితి నెలకు 5000 రూపాయలుగా నిర్ణయించారు. ఇది వరకటి శైశవ దశ మూడేళ్ల కాలాన్ని 22.9.97 నుండి ఎత్తివేశారు. 20 మంది అంతపైన వుద్యోగులున్న సంస్థలకు వర్తింప చేశారు. అలాంటి సంస్థల్లో చేరిన వుద్యోగులందరూ, వుద్యోగంలో చేరిన నాటి నుండి యీ ఫండ్‌లో సభ్యులుగా చేరటానికి అర్హులవుతారు.

ఈ చట్టం పరిధిలోకి రాని ఏ సంస్థయైనా స్వచ్ఛందంగా యీ పథకాన్ని తన వుద్యోగులకు అన్వయించుకోవచ్చని చట్టంలో ఒక నిబంధన వుంది. అయితే, అటువంటి పథకాన్ని యజమానులు, వుద్యోగులు పరస్పర ఒప్పందంతో అమలు పరచవలసి వుంది. 50 మందికి తక్కువగా వుద్యోగులున్న కో-ఆపరేటివ్ సొసైటీలకు, సంస్థలకు యీ చట్టం వర్తించదు.

ఈ చట్టం ప్రస్తుతానికి అందించేవి

నిర్బంధ ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ డిపాజిట్‌తో జత అయిన బీమా

22.9.1997 నుండి వేతనాల్లో 12 శాతం రేటు ప్రకారం యజమాని చెల్లించాల్సి వుంది. షెడ్యూల్ -1 క్రింది పేర్కొన్న 177 పరిశ్రమలు/ సంస్థలకు యిది వర్తిస్తుంది. వేతనాల్లో 10 శాతం చెల్లింపు వర్తించే పరిశ్రమలు, సంస్థలు

యివి.

1. జనపనార పరిశ్రమ
2. బీడీ పరిశ్రమ
3. ఇటుకల పరిశ్రమ
4. పీచు పరిశ్రమ(నూలు రంగం తప్ప ఏదైనా)
5. జిగురు/బంక ఫ్యాక్టరీలు
6. ఖాయిలాపడ్డ పరిశ్రమ,
7. ఏదైన ఆర్థిక సంవత్సరంలో లాభం తర్వాత భారీ నష్టాలు వచ్చిన ఏదైనా సంస్థ.

(గమనిక: (6) (7)లో పేర్కొన్నవి. పారిశ్రామిక ఆర్థిక పునర్నిర్మాణ మండలి (బి.ఐ.ఎఫ్.ఆర్.) ఆయా సంస్థ ఖాయిలాపడినట్లు ప్రకటించిన ప్రమాణాల ఆధారంగా వుండాలి. అయితే బి.ఐ.ఎఫ్.ఆర్. ఖాయిలా పడినట్లు ప్రకటించినప్పటికీ పైన పేర్కొన్న (6), (7) క్రిందకు వచ్చిన సంస్థలు, ఆ పరిధిలోకి వచ్చినప్పటి తేదీ నుండి తమ చెల్లింపులు 12 శాతం నుండి 10 శాతానికి తగ్గించుకోవచ్చు.

ఈ చట్టంలోని నిబంధనలలో యింకా కొన్ని

(ఎ) ఈ చట్టం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రింద వున్న సంస్థలకు వర్తించదు.

(బి) కొన్ని యాజమాన్యాలు తమ స్వంత ప్రావిడెంట్ ఫండ్‌లను ఏర్పాటు చేసుకొనేందుకు కేంద్రప్రభుత్వం అధికారమివ్వవచ్చు.

(సి) ఏ సంస్థలోనైనా స్వంత ఇ.పి.ఎఫ్. పథకం క్రింద ప్రావిడెంట్ ఫండ్ సదుపాయాలు అనుకూలంగా లేనట్లయితే. కేంద్ర ప్రభుత్వం అలాంటి సంస్థలను మినహాయించవచ్చు.

(సి) క్రింద మినహాయింపు జరిగిన సంస్థను మినహాయింపబడిన సంస్థలుగా పరిగణింపబడతాయి. అలాంటి ఫండ్ ప్రత్యేక ట్రస్టీల బోర్డుతో నిర్వహించబడినట్లయినా ఆ సంస్థ ఇ.పి.ఎఫ్. సంస్థ పరిధిలోకి వస్తుంది. (ఎ), (బి) తరగతుల క్రింద వచ్చిన సంస్థలు ఇ.పి.ఎఫ్. చట్టం పరిధి నుండి బయట వున్న సంస్థలుగా పరిగణింపబడతాయి.

ఈ చట్టం 1952 నుండి అమలులో వుంది. అయినా, 47 సంవత్సరాల తర్వాత కూడా ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ పథకం కింద చేరిన సంఖ్య 31.3.1999 నాటికి 2 కోట్లకు కొద్దిగా ఎక్కువ మాత్రమే వుంది.

ఇ.పి.ఎఫ్. క్రింద వచ్చిన సంస్థలు

మినహాయింపబడినవి : 3,123

మినహాయింపు కానివి : 3,15,307

మొత్తం :3,18,430

సభ్యుల సంఖ్య :

మినహాయింపబడిన సంస్థల్లో : 41,08,570

మినహాయింపు కాని సంస్థల్లో : 1,90,10,720

మొత్తం 2,31,19,290.

సభ్యత్వంలో తగ్గుదల :

ప్రతి సంవత్సరం యీ పథకం క్రింద ఎక్కువ సంస్థలు, సభ్యులు చేరుతున్నారని, ప్రభుత్వం చెప్తున్నప్పటికీ, ఉద్యోగ విరమణ వల్ల సభ్యుల సంఖ్య పెరుగుతూ వుంది. గత నాలుగు సంవత్సరాలు అంటే 1995-96నుండి 1998-99 లెక్కలు ఈ విధంగా వున్నాయి.

విరమించిన సభ్యులు

సంవత్సరం	మినహాయింపు కాని సంస్థల్లో	మినహాయింపబడ్డ సంస్థల్లో	మొత్తం
1995-96	11,13,883	1,10,685	12,24,568
1996-97	11,79,311	2,97,002	14,76,313
1997-98	10,15,212	3,31,955	13,47,167
1998-99	15,16,037	5,20,517	20,36,554
మొత్తం	48,24,443	12,60,159	60,84,602

31-3-1995 నాటికి ఇ.పి.ఎఫ్. సభ్యత్వం 1,87,24,232 వుంది ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో సభ్యత్వం 32.49 శాతం తగ్గింది. గత నాలుగు సంవత్సరాల్లో నికర పెరుగుదల, (క్రొత్తగా చేరిన సభ్యుల సంఖ్య నుండి విరమించిన సభ్యుల సంఖ్యను తీసివేసిన తర్వాత) 43,95,058. అంటే నికర పెరుగుదల శాతం 23.47 మాత్రమే. 1992 తర్వాత, యీ ఇ.పి.ఎఫ్. పథకాన్ని ఏ కొత్త పరిశ్రమ/

సంస్థకు పొడగించబడలేదు.

మినహాయింపబడ్డ సంస్థల్లో ఇ.పి.ఎఫ్. సభ్యులు సంఖ్య నికరంగా తగ్గుతూ వచ్చింది.

31.3.95 నాటి సభ్యత్వం	45,47,934
31.3.99 నాటి సభ్యత్వం	41,08,570
తరుగుదల	4,39,364
శాతం	9.85%

మినహాయింపు తరగతి క్రిందికి వచ్చే సంస్థలు సాధారణంగా సంఘటిత రంగ పరిశ్రమలు. అందులో శాశ్వత వేతనాల వుద్యోగులు యీ పథకం క్రింద సభ్యులుగా చేరుతారు. మినహాయింపు పొందిన సంస్థల్లో సభ్యత్వం సంఖ్య నికరంగా తరిగిందంటే దాని అర్థం దేశంలో, శాశ్వత వుద్యోగాలు కాక రోజువారీ జీతాల వుద్యోగాలు పెరిగాయన్న మాట.

బకాయిల పెరుగుదల

ఈ చట్టం క్రింద యజమానులు తమ వాటా చెల్లించకపోవడం వల్ల ప్రావిడెంట్ ఫండు బకాయిలు బాగా పెరిగాయి.

<u>1998-99 సంవత్సరాంతంలో బకాయిలు</u>

మినహాయింపబడ్డ రంగం	- రూ.234.87 కోట్లు
మినహాయింపబడని రంగం	- రూ.338.31 కోట్లు
మొత్తం	- రూ.573.18 కోట్లు

ఈ మొత్తంలో మినహాయింపబడని రంగంలో 77-54 శాతం, మినహాయింపబడ్డ రంగంలో 98.74 శాతం బకాయిలను రాబట్టేందుకు వీలులేనివిగా పరిగణించడం జరిగింది. ఇ.పి.ఎఫ్. నిర్వహణా ఖర్చులను తనిఖీ ఖర్చులను పై రెండు రంగాలు భరిస్తాయి. బాధ్యతల నుండి తప్పుకున్నప్పుడు విధించే పెనాల్టీ ఛార్జీలను కూడా భరించవలసి వుంది. 31-3-99 నాటికి నిర్వహణ, తనిఖీ ఖర్చులు

20.64 కోట్ల రూపాయలకు తనిఖీ ఛార్జీలు 94.65 కోట్ల రూపాయలను యీ రెండు రంగాలు చెల్లించక బకాయి పడ్డాయి.

ఖాయిలా పడే పరిశ్రమల సంఖ్య పెరిగే కొద్ది బకాయిలు కూడా పెరుగుతూ వున్నాయి. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్‌లోని జనపనార మిల్లుల పరిస్థితి గమనించండి. అక్కడ 60 జూట్ మిల్లులున్నాయి. వాటిలో 2-72 లక్షల మంది కార్మికులున్నారు. ఆ 60 మిల్లులలో 28 బకాయి పడ్డాయి. బకాయిల మొత్తం 31-3-81 నాటికి 8-16 కోట్ల రూపాయలు. అవి 31-3-1999 నాటికి 128.50 కోట్ల రూపాయలకు పెరిగింది. అందులో 40.91 కోట్ల రూపాయలను రాబట్టేందుకు వీలుపడనివిగా వర్గీకరించారు. కారణం ఆ మిల్లులు మూసివేయబడడమో, వ్యాజ్యంలో వుండడమో లేక ఖాయిలా పడి బి.ఐ.ఎఫ్.ఆర్. క్రింద వుండడమో జరిగింది.

<u>తిరిగి రాబట్టడమనేది ఒక నాటకం</u>

బకాయిలను రాబట్టేందుకు చట్టంలో చాలా నిబంధనలున్నాయి. చెల్లించని సంస్థపై కోర్టులో వ్యాజ్యం వేయవచ్చు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చు. ఇంకా ఇతర చర్యలను చేపట్టవచ్చు. అయితే, చెల్లించని సంస్థల సంఖ్య పెరుగుతున్నప్పటికీ వాటిపై చర్యలు తీసుకొన్నది అతి స్వల్పం. చర్యల కొనసాగింపు కూడా ఎంతో మందకొడిగా జరుగుతూ వుంది.

31-3-1999 నాటికి ఆ చట్టం సెక్షన్ 14 క్రింద నమోదు చేసిన కేసులు 79,886 వున్నాయి. ఆ నాటికి యింకా 7971 కేసులు 4, ఐ.పి.సి. 406/409 క్రింద పోలీసు స్టేషన్లలో పెండింగ్‌లో వున్నాయి. మొత్తం సంవత్సర కాలంలో కోర్టులలో పెట్టిన కేసులు 12 మాత్రమే. ఆ విధంగా 31.3.1999 నాటికి ఐ.పి.సి. ,సెక్షన్ల క్రింద కోర్టుల్లో పెండింగ్‌లో వున్న కేసులు 501. గత సంవత్సరం ఒకే ఒక్క కేసులో జడ్జిమెంటు వచ్చింది. అదీ ముద్దాయిని విడుదల చేసింది. యజమానులు ఇ.పి.ఎఫ్. సంస్థ అధికారుల మధ్య అలాగే యజమానులు, పోలీసు అధికార్ల మధ్య వున్న లాలూచీ వ్యవహారాలవల్ల బకాయిలను రాబట్టే నిబంధనలు ఒక పరిహాసంగా మారాయి. అయినా, నేరస్థులపై తీసుకునే నిబంధనలు చాలా కఠినంగా వున్నాయనీ, వాటిని ఎత్తివేయాలనీ, లేక సడలించాలనీ యజమానులు గగ్గోలు పెడ్తున్నారు.

<u>దిగజారిన సేవలు</u>

క్లెయింలను పరిష్కరించడంలోనూ, లేక సభ్యులకు అకౌంట్ల స్టేట్‌మెంటులను

పంపడంలోనూ, ఇ.పి.ఎఫ్. వివిధ ఆఫీసుల సేవ చాలా అధ్వాన్నంగా ఉంది. ఉదాసీనత, లంచగొండితనం, అక్రమ పద్ధతుల అయోమయం లాంటివి ఇ.పి.ఎఫ్. నిర్వహణలో బాగా చోటుచేసుకున్నాయి. ఇ.పి.ఎఫ్. సంస్థ అందించిన లెక్కల ప్రకారమే 31-3-1999 నాటికి ఒక కోటి అకౌంట్ల స్టేట్‌మెంట్లు సభ్యులకు యివ్వకుండా పెండింగ్‌లో పెట్టారు. 50 వేల క్లెయింలు పెండింగ్‌లో వున్నాయి. క్లెయిమ్ ఫారాలు ముట్టిన 30 రోజుల్లో పరిష్కరించి డబ్బు చెల్లించాలని, ఇ.పి.ఎఫ్. పథకాన్ని సవరించినట్లు ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. ఆ కాల పరిధి మించినట్లయితే ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ జవాబుదారీ వహించాలని, 30 రోజుల పరిధిని దాటిన 12 శాతం అపరాధ వడ్డీ చెల్లించాలని ఆ సవరణలో వుంది. అయితే, ఆచరణలో క్లెయింల పరిష్కారంలో ఏమాత్రం మెరుగుదల కనిపించలేదు. ఆ సవరణలో ఒక లొసుగును కూడా చేర్చారు. క్లెయింఫారంలో ఏదైనా లోపం కనిపిస్తే 30 రోజులలోపల వాపసు పంపించవచ్చు. లోపాలు వెదకడంలో పి.ఎఫ్. అధికార్లకు కష్టమైన పనికాదు. 1998-99లో అలా వాపసు పంపబడ్డ క్లెయింలు 3 లక్షలున్నాయి!

ఎక్కువ మంది కార్మికులకు వర్తించని చట్టం

ఈ పథకం వెలుపల వున్న కార్మికులకు యీ ఇ.పి.ఎఫ్. పథకాన్ని విస్తృతంగా వర్తింపచేయాలని కార్మిక సంఘాలన్నీ ఏకగ్రీవంగా డిమాండు చేస్తున్నాయి. షెడ్యూలు 1లో ప్రత్యేకంగా పేర్కొన్న పరిశ్రమలు, సంస్థలకు బదులు అన్ని పరిశ్రమలకు, సంస్థలకు వర్తించే విధంగా చట్టాన్ని సవరించాలని కోరాయి. పథకం1 కింద కనీస కార్మికుల సంఖ్యను 20 నుండి 10కి తగ్గించాలని కోరాయి. 14-8-1999 తేదీన, ఇ.పి.ఎఫ్. ట్రస్టీల కేంద్ర మండలి సమావేశంలో, కేంద్ర కార్మిక మంత్రి సత్యనారాయణ జతియా మాట్లాడుతూ, “ఇంకా ఎక్కువ సంఖ్యలో సంస్థలకు, కార్మికులకు యీ చట్టం వర్తించే విధంగా చేయాలని కాంట్రాక్టు కార్మికులకు కూడా వర్తించే విధంగా సరియైన విధానాన్ని కనుగొనాలని చెప్పారు. అయితే, యజమానుల లాబీ వొత్తిడి మేరకు కేంద్ర ప్రభుత్వం, చట్టాన్ని ఎక్కువ కార్మికులకు వర్తింపచేయాలనీ, కార్మిక సంఘాలు డిమాండుకు సంబంధించి ఎలాంటి చర్యను తీసుకోలేదు. అయితే, ఇ.పి.ఎఫ్. పథకం వర్తించే వేతన పరిధిని 5000 రూ॥కు పెంచారు. అది 1-10-1994 నుండి అమలులోకి వచ్చింది. వేతన పరిధిని పూర్తిగా తొలగించాలనే కార్మిక సంఘాల కోరికను కేంద్ర ప్రభుత్వం ఖాతరు చేయలేదు. ఆ డిమాండు 1996 మార్చిలో చేయబడింది. దానిపై యింతవరకు ఎలాంటి నిర్ణయాన్నీ తీసుకోలేదు.

వడ్డీరేటులో కోత

1989-90 నుండి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండు నిధులపై 12 శాతం వడ్డీ వస్తూ వుంది. ప్రభుత్వం చేసిన మార్గదర్శక సూత్రాల కనుగుణంగా ప్రావిడెంట్ ఫండు నిధులను పెట్టుబడి పెట్టడమే ఇందుకు కారణం. ఆ మార్గదర్శక సూత్రాల ప్రకారం 25% నిధులను విధిగా కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టాలి. 15 శాతం రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో వుంచాలి. అవిగాక ఎక్కువ మొత్తాలు రిజర్వ్ బ్యాంకు స్పెషల్ డిపాజిట్ స్కీములో పెట్టుబడి పెట్టబడ్డాయి.

ఇప్పుడు జి.పి.ఎఫ్. (ప్రభుత్వ ఉద్యోగుల) పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, స్పెషల్ డిపాజిట్ స్కీముల డిపాజిట్లపై వడ్డీరేటును 12 శాతం నుండి 11 శాతానికి ప్రభుత్వం తగ్గించింది. చిన్న తరహా పొదుపు మొత్తంపై కూడా వడ్డీరేటు తగ్గించింది. అతి తక్కువ వడ్డీరేటుతో తమకు పెట్టుబడులను సమకూర్చాలనే పెద్ద పారిశ్రామిక వేత్తల కోరిక మేరకు, ప్రభుత్వం యితరత్రా సమకూడిన అన్ని రకాల పెట్టుబడులపై వడ్డీరేటు తగ్గించిందనేది నిజం. ఈ విషయంలో ఇ.పి.ఎఫ్. ట్రస్టీల కేంద్ర మండలి మొరను కూడా ప్రభుత్వం ఆలకించలేదు.

ఈ మధ్య కేంద్ర కార్మిక మంత్రి సత్యనారాయణ జైతియా ఛైర్మన్‌గా వున్న యీ ట్రస్టీల బోర్డు ఏకగ్రీవంగా, 12 శాతం వడ్డీ కొనసాగించాలనే తీర్మానాన్ని ఆమోదించింది. అయినా 2000-01 సంవత్సరానికి వడ్డీరేటు 12 నుండి 11 శాతానికి తగ్గించింది. దినదినం పెరిగే ద్రవ్యోల్బణం వల్ల సామాజిక భద్రత పునాదిగా వున్న యిలాంటి నిర్బంధ పొదుపు మొత్తాల నిజమైన విలువ తరిగిపోతూ వుంది. అందువల్ల కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయి. ఇంకొకవైపు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ నిధులను ప్రైవేట్ రంగంలోని బాండ్లు సెక్యూరిటీలలో పెట్టుబడిగా పెట్టేందుకు ద్వారాలను తెరుస్తూ 1998 బడ్జెట్‌లో ఆర్థికమంత్రి యశ్వంత్ సిన్హా మార్గాన్ని సుగమం చేశారు. ఆ నిధులను చంచలమైన, షేర్ మార్కెట్ వైపు మరల్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

---

5. ఉద్యోగుల పెన్షన్ పథకం

(Employees Pension scheme)

జీవిత కాలమంతా నిల్వ చేసిన పొదుపు మొత్తం ఒకేసారి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సమయంలో ప్రావిడెంట్ ఫండు సమకూర్చుతుంది. ఒకవేళ ఉద్యోగికి

అకాల మరణం సంభవిస్తే ఆ మొత్తం కుటుంబానికి యివ్వబడుతుంది. ప్రతినెల చెల్లింపబడే పెన్షన్, రిటైర్ అయిన వుద్యోగికి గాని, ఆయన చనిపోయిన తర్వాత భార్యకుగాని కుటుంబ పోషణకు బాగా ఉపకరిస్తుంది.

ప్రపంచంలోని కార్మికులంతా వృద్ధాప్య సదుపాయం కోసం నిర్బంధ పెన్షన్ పథకాలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ వున్నారు. భారతదేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు యింకా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా లాంటి కొన్ని సంస్థల వుద్యోగులకు చాలా కాలం నుండి పెన్షన్ సదుపాయాలు అమలులో వున్నాయి. అయితే, అత్యధికంగా వున్న కార్మికులకు మాత్రం పెన్షన్ డిమాండును ఒప్పుకొనడాన్ని ప్రభుత్వం తిరస్కరించింది.

కుటుంబ పెన్షన్ పథకం 1971

ఇ.పి.ఎఫ్. స్కీములో ఒక భాగంగా ఫ్యామిలీ పెన్షన్ స్కీమును ప్రభుత్వం 1971లో ప్రవేశపెట్టింది. యజమానులు, వుద్యోగులు ప్రావిడెంట్ ఫండుకు ప్రతినెల జమచేసే ఒండొరుల మొత్తంలో వేతనంలో 1.16 శాతంకు సరిపడా నిధిని యీ పెన్షన్ పథకం వైపు మళ్ళిస్తారు. ప్రభుత్వం కూడా 1.16 శాతం వేతనాన్ని కలుపుతుంది. ఈ పథకం కింద కార్మికుని కుటుంబం, విధించిన రేట్ల ప్రకారం నెల వారీ పెన్షన్ పొందే సదుపాయం వుంది. కనీస పెన్షన్ 250 రూ. గరిష్ట పెన్షన్ 1050 రూ. 7 సంవత్సరముల వరకు పొందవచ్చు. 31-3-1971 తర్వాత ఇ.పి.ఎఫ్. స్కీములో చేరిన వుద్యోగులందరికీ తప్పనిసరిగా వర్తిస్తుంది. ఆ తేదీకి ముందు చేరిన సభ్యులకు వారి వారి యిష్టాలపై ఆధారపడి వుంది.

1971 నుండి 1995 వరకు ఫ్యామిలీ పెన్షన్ పథకం పనితీరును గమనిస్తే, అది కేవలం నిధులు ప్రభుత్వ పబ్లిక్ అకౌంటులోకి వెళ్ళడమే కనిపిస్తుంది. అలా 1995 నాటికి 9000 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. కాని చనిపోయిన కార్మికుల కుటుంబాలకు పెన్షన్ రూపంలో చేరింది నామమాత్రమే. అర్హత పొందిన కుటుంబాలకు ఫండులో కేవలం ఒక వంతు మాత్రమే చేరింది.

ఫ్యామిలీ పెన్షన్ స్కీము అమలు జరపడంలో అవకతవకలున్నాయని గమనించి ఆ పథకం తగిన విధంగా లేదని గుర్తించి, పైగా అర్థవంతమైన పెన్షన్ పథకం కోసం1995లో ప్రభుత్వం ఇ.పి.ఎఫ్. స్కీముతో ముందుకొచ్చింది. 1993తో యీ పథకంపై ప్రాథమిక చర్యలు తీసుకొనే సమయంలోనే, పెన్షన్ అనేది మూడవ

రిటైర్మెంట్ సదుపాయంగా వుండాలని సి.ఐ.టి.యు. డిమాండు చేసింది.

అయితే, దురదృష్టవశాత్తు కార్మిక ఉద్యమంలోని ఒక భాగం ప్రభుత్వంతో కుమ్మక్కైంది. ఫలితంగా ప్రావిడెంట్ ఫండు అకౌంటులో జమ అయిన దాన్లో 50 శాతం ఇ.పి.ఎఫ్.పథకానికి మళ్ళించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ పథకం ద్వారా సభ్యులందరికి నెలవారీ పెన్షన్‌ను చెల్లిస్తామని ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంది. కార్మిక ఉద్యమంలోని ఒక భాగం ప్రభుత్వంతోనూ, యజమానులతోనూ చేతులు కలిపి, పెన్షన్ మూడవ రిటైర్‌మెంటు బెనిఫిట్‌గా లేకుండా చేసింది.

ఎంప్లాయీస్ పెన్షన్ స్కీము - 1955

అనుకూల శక్తుల ప్రోద్బలంతో కేంద్ర ప్రభుత్వం ఎంప్లాయీస్ పెన్షన్ స్కీము 1995, ఆర్డినెన్స్‌ను ప్రవేశపెట్టింది. అది 1971 ఫ్యామిలీ పెన్షన్ స్కీము స్థానంలో వచ్చింది. దాన్ని 16-11-1995 నుండి అమలులోకి తెచ్చారు. ఆ తర్వాత అది చట్టంగా మారింది.

ప్రభుత్వ పెన్షన్ పథకంపై విస్తృతంగా చర్చ జరిగింది. సుప్రీం కోర్టులో దాన్ని సవాలు చేయడం కూడా జరిగింది. సి.ఐ.టి.యు. మిగతా యితర కార్మిక సంఘాలతో కలిసి దీర్ఘకాల పోరాటాన్ని నడిపింది. అవన్నీ ఇటీవలి చరిత్రలో భాగమై పోయాయి.

ఆచరణ సూచికలు!

నాలుగు సంవత్సరాల లగాయితు యీ క్రొత్త పెన్షన్ పథకం అమలులో వుంది. అయితే ఆచరణ-సూచికలు ఏంటి? 16-11-1995 నుండి 31-3-1999 వరకు జరిగిన పెన్షన్ చెల్లింపుల గురించి ఇ.పి.ఎఫ్. సంస్థ ఇచ్చిన వివరాలు యీ విధంగా వున్నాయి.

ఎ) సభ్యుని పెన్షన్

నిర్ణీత కాలం ముందు పెన్షన్ (50-57 సంవత్సరాలు)	-	1,10,592
ఉద్యోగ విరమణ పెన్షన్ (58 సంవత్సరాలు)	-	1,11,597
వికలాంగ పెన్షన్	-	365
మొత్తం (ఎ)		2,22,554

బి. భర్త/భార్య పెన్షన్

ఉద్యోగం చేస్తూ మరణం -	73,497
ఉద్యోగానికి దూరంగా వున్నప్పుడు మరణం	- 5,589
మొత్తం (బి)	79,086
సి) నామిని పెన్షన్ (సి.)	- 193
డి) అనాథ పెన్షన్ (డి) -	1,197
మొత్తం ఎ.బి.సి.డి.	3,03,030
ఇ. పిల్లల పెన్షన్ (ఇ)	86,851
మొత్తం	3,89,881

పిల్లల పెన్షన్ భార్య/భర్త పెన్షన్ కలిపి చెల్లిస్తారు. అందువల్ల పైన వివరించిన ప్రకారం నిజంగా చెల్లించిన పెన్షన్ కేసులు 3,03,030 మాత్రమే. ఇదే సమయంలో 1995-96 నుండి 1998-99 మధ్య విరమించిన సభ్యుల సంఖ్య భారీగా 60,84,602గా వున్న విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలి.

అయితే 31-3-1999 నాటికి విరమించిన ఫ్యామిలీ పెన్షన్ స్కీము క్రింద వితంతువు/పిల్లల పెన్షనర్లు 1,73,893 మంది వున్నారు. 1-4-1995 నాడు ఆ సంఖ్య 1,90,643. 1971 ఫ్యామిలీ పెన్షన్ స్కీము క్రింద ఎంతమంది వితంతువు/పిల్లలకు పెన్షన్లు 16-11-1995 నుండి 31-12-1999 వరకు విడుదల చేశారో ఇ.పి.ఎఫ్. సంస్థ ప్రకటించలేదు. ఏమైనప్పటికీ ఎఫ్.పి.ఎస్.71- క్రింద వుద్యోగ కాలంలో చనిపోయినప్పుడే నెలవారీ పెన్షన్లు చెల్లిస్తారు కనుక 16-11-1995 తర్వాత ఎఫ్.పి.ఎస్. 71 క్రింద వున్న లబ్ధిదార్లు అత్యంత స్వల్పమని చెప్పవచ్చు.

"లక్షల మంది వుద్యోగాల నుండి రిటైరై తమ జీవిత సాయం సమయంలో, కేవలం గ్రాట్యుటీ ప్రావిడెంట్ ఫండుతో కాలం గడుపుతున్నారు. ఈ ఇ.పి.ఎఫ్.95ను సమర్థించిన బాపతంతా వారిపై మొసలి కన్నీరు కార్చారు. ఇ.పి.ఎఫ్. 95 అమలులోకి వచ్చిన తర్వాత కూడా 57 లక్షల మంది ఆ స్కీము సభ్యత్వం నుండి విరమించుకున్నారు. వారికి ఎలాంటి పెన్షన్ లేదు. ప్రభుత్వ పథకాన్ని సమర్థించిన కార్మిక సంఘాల నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి.

భారీ నిధులను ప్రభుత్వమే స్వాహా చేసింది

ప్రావిడెంట్ ఫండు నుండి కార్మికులకు చెందిన భారీ మొత్తాన్ని యీ పెన్షన్

పథకానికి మరల్చి ప్రభుత్వం తన కోరికను తీర్చుకుంది. భారీ ఎత్తున ఆర్థిక వనరులను కైవసం చేసుకుంది. 31-5-2000 నాటికి పెన్షన్ ఫండు పెట్టుబడులు ప్రభుత్వం క్రింద 12900 కోట్ల రూపాయలు నిల్వ వున్నాయి. పైగా పబ్లిక్ అకౌంటు క్రింద కేంద్ర ప్రభుత్వం వద్ద 15,160 కోట్ల రూపాయలు చేరాయి.

కేంద్ర ప్రభుత్వం 15000 కోట్ల రూపాయలు తన వద్ద వుంచుకొని దానిపై 8.5 శాతం మాత్రం వడ్డి చెల్లిస్తూ వుంది. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్, స్టాండింగ్ లేబర్ కమిటీ, ఇ.పి.ఎఫ్. ట్రస్టీల కేంద్ర మండలి సంయుక్తంగా ప్రభుత్వ వడ్డీరేటు 12.5 శాతానికి పెంచమని కోరుతూ ఏకగ్రీవంగా కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించాయి. లేనట్లయితే ఆ 15 వేల కోట్ల రూపాయలను ఇ.పి.ఎఫ్. ట్రస్టీల కేంద్ర మండలికి వొప్పజెప్పాలని కోరాయి. అయినప్పటికీ, ప్రభుత్వం ఆ కోరికను తిరస్కరించింది. పైగా పి.ఎఫ్.కు తన 1.16 శాతం ప్రభుత్వం వాపసు తీసుకుంటానని బెదిరించింది.

ఇ.పి.ఎఫ్.95ను ప్రవేశపెట్టిన తర్వాత ఎఫ్.పి.ఎస్.71 క్రింద కేంద్ర ప్రభుత్వం తన పబ్లిక్ అకౌంట్‌లో తాను జమచేసిన నిధుల నుండి చెల్లింపులను అనుమతించలేదు. ఎఫ్.పి.ఎస్.71 లబ్ధిదార్లకు నూతన ఇ.పి.ఎఫ్.లో తాజాగా జమ అయిన నిధుల నుండే చెల్లించారు. ఆ విధంగా పబ్లిక్ ఫండులోని పెన్షన్ నిధుల విడుదలపై ప్రభుత్వం ఆంక్షలు విధించిన మూలంగా, ఆ మొత్తమంతా ప్రభుత్వ అధీనంలోనే వుంది. తాను చెల్లించవలసిన 8.5 శాతం వడ్డీ కూడా పబ్లిక్ అకౌంట్‌లో జమచేసింది. సంప్రదించిన ఆక్చువరీ (సాంఖ్యక శాస్త్ర నిపుణుడు) కూడా తన రిపోర్టులో యీ పద్ధతిని విమర్శించాడు. "ఈ పద్ధతి పెన్షనర్లకు అందుబాటులో వుండే నిధులు చాలావరకు తగ్గిపోయాయి" అని వ్యాఖ్యానించారు.

అల్ప సహాయం

మూడు సంవత్సరాల కొకసారి బదులు, ప్రతి సంవత్సరం, పెన్షన్ ఫండ్‌ను మదుపు చేయాలని చేసిన ప్రభుత్వ నిర్ణయంపై పెన్షన్ స్కీమును బలపరచిన వారి సంతోషానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. అదొక ఘనవిజయంగా భావించారు. సాంవత్సరిక మదింపు ద్వారా జీవన వ్యయ సూచికతోపాటు దానికి అనుసంధానంగా వున్న పెన్షన్ విలువ కూడా పెరుగుతుందని వారు జోస్యం చెప్పారు. మొదటి మదింపు వల్ల పెన్షన్ లాభాల్లో కేవలం 4 శాతం పెరిగింది. రెండవ మదింపునకు 15 నెలలు తీసుకున్నారు. దీనివల్ల 5.5 శాతం లాభం వొనకూడింది. 31.3.2000

నాటికి నాల్గవ మదింపు చేయవలసి వుంటే యింతవరకు మూడవ మదింపే జరగలేదు. పెన్షన్ మూడవ రిటైర్‌మెంటు సదుపాయంగా వుండాలని సి.ఐ.టి.యు. డిమాండు చేసినపుడు మిగతా కార్మిక సంఘాలు

"రెండు సంఖ్య కన్నామూడు సంఖ్య ఎక్కువే గదా!" అంటూ హేళన చేశారు. ప్రధాన పరిశ్రమలైన నూనె, ఉక్కులాంటి వాటిల్లో ప్రావిడెంట్ ఫండుతోపాటు పరిశ్రమ స్థాయి పెన్షన్‌ను కార్మిక సంఘాలు రాబట్టుకున్న సమయంలోనే ప్రధానమైన నాలుగు కార్మిక సంఘాలు ప్రభుత్వంతో లాలూచీ పడ్డాయి.

<u>కపటమైన మినహాయింపు షరతు</u>

స్కీము 39 పేరా లోని మినహాయింపు షరతు, కార్మికులను మోసగించే షరతుగా బయటపడింది. గత నాలుగు సంవత్సరాల్లో ఆ పేరా 39 క్రింద ఎన్నో దరఖాస్తులు వచ్చాయి. అయితే అన్నింటిని త్రోసిపుచ్చారు. ఇంతవరకు రెండు కేసుల విషయంలో మాత్రమే మినహాయింపు యివ్వబడింది.

ప్రభుత్వరంగ సంస్థ అయిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మినహాయింపునకు దరఖాస్తు పెట్టుకుంది. దానిపై ఇ.పి.ఎఫ్. సంస్థ సంఖ్యాక నిపుణుడు(Actuary) తప్పక మినహాయింపు యివ్వవలసినకేసని సిఫార్సు చేశాడు. అయినా ప్రభుత్వం తిరస్కరించింది.

ప్రభుత్వం దురుద్దేశ్యపూర్వకంగానే పెన్షన్ స్కీములో ఆ షరతు విధించింది. అది కార్మికులకు మినహాయించేందుకు కాదు. ఎందుకంటే పెన్షన్ స్కీము అధికంగా విభిన్న సబ్సిడీలపై ఆధారపడి వుంది. అంటే అధికవేతనాలు పొందే కార్మికుల చెల్లింపులను వుపయోగించడం ద్వారా, యీ స్కీము అమలు జరుగుతూ నిలదొక్కుకుంది.

పెన్షన్ స్కీము ఒక భాగంగా వున్న బి 1952 ఇ.పి.ఎఫ్. చట్టంలో ప్రావిడెంట్ ఫండుకు సంబంధించి మినహాయింపును మంజూరు చేసేందుకు రెండు నిబంధనలున్నాయి.

ఆ చట్టంలోని సెక్షన్ 17, ఏ సంస్థకైనా మినహాయింపు మంజూరు చేసేందుకు వున్న నిబంధన అది. "అలాంటి సంస్థలో వున్న వుద్యోగులు ప్రావిడెంట్ ఫండు, పెన్షన్, గ్రాట్యుటీ సదుపాయాలను పొందుతూ వుండి, ప్రభుత్వ వుద్దేశ్యంలో అలాంటి సదుపాయాలు ప్రత్యేకంగాగాని, వుమ్మడిగా గాని లేక మొత్తంగా గాని, యీ చట్టం

సమకూర్చే సదుపాయాలకు మిన్నగా వుంటే మినహాయింపు యివ్వవచ్చు"

అదే సెక్షన్ 17 ఉప సెక్షన్ (2)లో "ఏ సంస్థతోనైనా వున్న వ్యక్తిగాని తరగతి వ్యక్తులుగాని మినహాయింపు పొందేందుకు ఏ పథకంతోనైనా నిబంధన వుండవచ్చు.'

అయితే సెక్షన్ 17,(2) పై (ఐసి) అనే నిబంధనను యిరికించారు. దాని ప్రకారం ఏ సంస్థయైనా పెన్షన్‌పథకం నుండి మినహాయింపు అర్హత పొందాలంటే "అలాంటి సంస్థ వుద్యోగులు, ఈ చట్టం క్రింద వున్న పెన్షన్ పథకం కంటే ఎక్కువగా లేక సమానమైన పెన్షన్ సదుపాయాలను పొంది వుండాలి"

ముఖ్యమైన తేడాను గమనించండి. ప్రావిడెంటు ఫండు నుండి మినహాయింపు పొందాలంటే ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుటీని, పెన్షన్ కలిపిన ప్రకారం "మొత్తానికి తక్కువగా వుండరాదు" ఆ షరతు ఒక తరగతి వుద్యోగులు, అంటే శాశ్వత ప్రాతిపదికగా వున్న వుద్యోగులు మినహాయింపు సౌకర్యం పొందవచ్చు. ఇంకొక తరగతి వుద్యోగులు అంటే కాంట్రాక్టు కార్మికులు ఇ.పి.ఎఫ్. చట్టంక్రింద వుండవచ్చు.

అయితే, పెన్షన్ స్కీము నుండి మినహాయింపు పొందాలంటే పెన్షన్ సదుపాయాలు మాత్రమే 'సమానంగా లేక ఎక్కువ అనుకూలంగా" వుండాలి. అంతేకాదు. మొత్తం వుద్యోగులు అంటే అధికార్ల నుండి కాంట్రాక్టు కార్మికుని వరకు సంస్థ యొక్క ప్రత్యామ్నాయ పెన్షన్ పథకం క్రిందికి వచ్చి వుండాలి.

పేరా 39, ఒక కంటి తుడుపు మాత్రమే

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల అధికార్ల వేతనాలు, వుద్యోగ పరిస్థితుల సమస్యపై నియమింపబడ్డ మోహన్ కమిటీ, తన రిపోర్టులో ఆ సంస్థల అధికార్లకు ప్రత్యేక పెన్షన్ పథకాన్ని సిఫార్సు చేస్తూ వారిని ఇ.పి.ఎఫ్. 1995 పరిధి నుండి మినహాయించాలని పేర్కొంది. కేంద్ర మంత్రివర్గ నిర్ణయంతో ప్రభుత్వం మోహన్ కమిటీ రిపోర్టును అంగీకరించింది.

సుప్రీంకోర్టులో పెన్షన్ పథకాన్ని సవాలు చేస్తూ చాలా అప్పీళ్ళు పెండింగులో వున్నాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని దృష్టిలో వుంచుకొని, ప్రభుత్వంలోని రెండు విభాగాలు విభిన్న వైఖరుల నవలంభించడాన్ని, సుప్రీంకోర్టు స్పష్టంగా ఎత్తిచూపింది. ప్రభుత్వ సంస్థల డిపార్టుమెంటేమో పెన్షన్ స్కీము ప్రభుత్వ సంస్థల అధికార్లకు ఐచ్చికమైందని భావించింది. కార్మిక మంత్రిత్వశాఖ మాత్రం ఐచ్చికం కాదనీ, పెన్షన్ స్కీములో చేరడం, చేరకపోవడం, అనే హక్కు కార్మికులకు లేదని చెప్తుంది. ఈ విషయంపై

స్పష్టమైన వైఖరి తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

2-5-2000 తేదీన జరిగిన విచారణలో సుప్రీంకోర్టు ముందు ప్రభుత్వం యీ విధంగా వాదించింది.

"ప్రభుత్వ రంగ సంస్థలు తమ స్వంత పెన్షన్ స్కీమును ఏర్పాటు చేసుకొనే అవకాశం ఇవ్వాలనే నిర్ణయాన్ని మార్పు చేయడమైంది. ఇప్పుడు, కేంద్ర మంత్రివర్గ నిర్ణయానుసారం, ప్రభుత్వరంగ సంస్థలను ఇ.పి.ఎఫ్. 1995 నుండి మినహాయించడమనేది ఇ.పి.ఎఫ్. 95లోని పేరా 39 నిబంధన ప్రకారం అందులోని షరతులన్నింటిని అవి నెరవేర్చితేనే యివ్వడమౌతుంది. అంటే ప్రభుత్వరంగ సంస్థలు ఇ.పి.ఎన్. 1995ను తప్పక అనుసరించాలి. - ప్రావిడెంట్ ఫండు సదుపాయంతోపాటు పెన్షన్ మూడో సదుపాయంగా వుండరాదని కూడా కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. క్లుప్తంగా యిదివరకే వుద్దేశించిన దాని ప్రకారం ప్రభుత్వ, ప్రైవేటు రంగ వుద్యోగులందరికీ ఇ.పి.ఎఫ్. 1995 నిర్బంధంగా వుంటుంది."

అందువల్ల ప్రభుత్వ నిర్ణయానుసారం పేరా 39 క్రింద వున్న మినహాయింపు నిబంధన అనేది కంటితుడుపు కోసమేననేది నిరూపితమైంది.

ఇ.పి.ఎఫ్. సంస్థ ఒక ప్రాంతీయ కమిటి సిబిటి పరిశీలనకు ఒక ప్రతిపాదన పంపింది. ప్రావిడెంట్ ఫండు పథకం తరహా ఒక తరగతి వుద్యోగులకు ఇ.పి.ఎఫ్. నుండి మినహాయింపు కోసం తాజా నిబంధన ఏర్పాటు చేయవలసిందిగా అది సిఫార్సు చేసింది. అయినా ఇ.పి.ఎఫ్. సంస్థ ఆ ప్రతిపాదనను వొప్పుకోలేదు. కారణమేమంటే, ఇ.పి.ఎఫ్. 95 అటూ ఇటూ సబ్సిడీలతో కూడిన పథకమని అలాంటి దాన్ని ఏవిధంగా విడదీసినా సదుపాయాల మొత్తం, ఆచరణయత, బాగా దెబ్బతింటాయని అది పేర్కొంది.

అందువల్ల, పెన్షన్ స్కీము పేరుతో కార్మికుల ప్రావిడెంట్ నిధిలో అధిక భాగాన్ని స్వాహా చేయాలని ప్రభుత్వంగట్టిగా భావిస్తోందనే విషయం స్పష్టమౌతుంది.

ప్రభుత్వానికి అండదండగా నిలిచిన కార్మిక సంఘాల నాయకత్వంలోని ఒక భాగం " ఈ పథకాన్ని ప్రస్తుతానికి వొప్పుకుందాం. ఆ తర్వాత దాన్ని మెరుగు పరచుకోవచ్చు" అంటూ కార్మికులను నమ్మించ ప్రయత్నించారు. గత నాలుగు సంవత్సరాల్లో ఏ మాత్రమైనా మెరుగుదల కనిపించిందా? ఏవో కొన్ని స్వల్ప మార్పులు తప్ప, కార్మికులకు కలిగే సదుపాయాల్లో పెద్దగా ఏ అభివృద్ధి కనిపించలేదు.

ఒక పోలిక

"మూడవ సదుపాయం" డిమాండుకు వ్యతిరేకంగా చేసిన వాదన ఏమంటే, ప్రభుత్వ వుద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండుకు సంబంధించి, దానికి సమానంగా ప్రభుత్వ చెల్లింపు వుండదు అని. అయితే ప్రావిడెంట్ ఫండు అకౌంటు నుండి, యజమానుల 8.33 శాతం చెల్లింపులను తీసివేసిన తర్వాత ఇ.పి.ఎస్.95 సదుపాయాలను ప్రభుత్వ పెన్షన్ సదుపాయాలతో పోల్చవచ్చు.

కనిష్ట పెన్షన్ (ఉద్యోగులకు)

ప్రభుత్వం క్రింద పెన్షన్ : రూ.1275 నెలకు

ఇ.పి.ఎఫ్. 95 క్రింద పెన్షన్ రూ.265/-

గరిష్ట పెన్షన్ (ఉద్యోగులకు)

ప్రభుత్వం కింద పెన్షన్ : అత్యధిక వేతనంలో 50 శాతం (అంటే 30,000 రూ॥)

ఇ.పి.ఎఫ్.. 95 క్రింద పెన్షన్ : రు.5000లో 50 శాతం (33 సంవత్సరాల సర్వీస్‌తో

కనిష్ట కుటుంబ పెన్షన్

ప్రభుత్వ పెన్షన్ క్రింద - రు.1275 నెలకు

ఇ.పి.ఎస్. 95 క్రింద రు.450 నెలకు

(ఇ.పి.ఎస్. 95 క్రింద పిల్లల కనిష్ట పెన్షన్ రు.150 నెలకు

అనాథపెన్షన్ 250 రూ॥ నెలకు)

ఇండెక్స్‌తో జతకూడిన సహాయం

ప్రభుత్వ పెన్షన్ కింద - ఉంది

ఇ.పి.ఎస్. 95 క్రింద - లేదు

"మూడు"ను ఆశించడం అసాధ్యమైన దురాశ. అందువల్ల "రెండు"ను వొప్పుకో. దాన్ని 'మూడు'గా విభజించు' అలా వారి వాదన నడిచింది. ఆ విధంగా చేసినా ప్రభుత్వం క్రింద "రెండు" ఇ.పి.ఎస్. 95 క్రింద "రెండింట మూడు" మధ్య చాలా తేడా వుంది. అది కార్మికుల ప్రయోజనాలకు తీవ్ర నష్టం. అయినా "కార్మిక సంఘాల డిమాండు మేరకు అధికంగా సవరింపబడ్డ పెన్షన్ స్కీము"ను అంగీకరించే మన మధ్య కొన్ని కార్మిక సంఘాలున్నాయి.

పెన్షన్ క్లెయింలను పరిష్కరించడంలో అసాధారణ జాప్యం, లెక్కలను తయారు చేయడంలో తప్పుడు పద్ధతులు, అర్హులైన పెన్షన్‌దారులకు రావలసిన సదుపాయాలను అందకుండా చేయడం, నెలవారీ పెన్షన్ ఆలస్యంగా చేరడం, చిన్న చిన్న అభివృద్ధికర మార్పులను కూడా ప్రభుత్వం తిరస్కరించడం, మదింపులో తిరోగమణ పద్ధతులు మంజూరైన అతి స్వల్ప సహాయాన్ని అందించడంలోనూ తీవ్రమైన జాప్యం, యింకా యితర ఆరోపణలు చాలా వున్నాయి. వీటన్నిటికి తోడు, ఇ.పి.ఎఫ్. సంస్థలో క్యాన్సర్‌లాంటి లంచగొండితనం తాండవిస్తూ వుంది.

ఇ.పి.ఎస్. 95కు గట్టిగా మద్దతిచ్చిన కార్మిక సంఘాల నాయకత్వం యీ లోపాలను వొప్పుకోక తప్పలేదు.

<u>విభ్రాంతి కలిగించే సమాచారం</u>

ఈనాటి పరిస్థితుల స్థితిపై దిగ్భ్రాంతి కొలిపే సమాచారం బయటపడింది.

ఇ.పి.ఎఫ్. సంస్థ పాలనా యంత్రం, కంప్యూటర్ల ద్వారా సంస్థలను సభ్యత్వాన్ని పరిశీలించి, కనుగొన్న విషయాలను యీ విధంగా నమోదు చేసింది.

ఈ పథకం కిందికి వచ్చిన సంస్థల్లో 46.12 శాతం, పనిచేయని సంస్థలు.

(తన అకౌంటులో కొంత మొత్తం మిగిలు వున్న ఏ ఒక్క సభ్యుడున్న సంస్థయైనా పనిచేసే సంస్థగా గుర్తింపబడుతుంది. అలాంటి అకౌంటు వున్న సభ్యుడు ఏ ఒక్కరూ లేని సంస్థలను 'పనిచేయని సంస్థలు'గా గుర్తిస్తారు)

ఇ.పి.ఎఫ్. మొత్తం సభ్యత్వంలో 32.44 శాతం చెల్లించని సభ్యులు 14.84 శాతం, వునికిలో లేని సభ్యులు.

(తన అకౌంటులో ఏదో కొంత మిగులు వుండి గత మూడు సంవత్సరాల్లో ఒక్కసారైనా తనవంతు చెల్లించిన యెడల అలాంటి సభ్యున్ని "యాక్టివ్ మెంబర్"గా గుర్తిస్తారు. గత మూడు సంవత్సరాల్లో ఒక్క చెల్లింపు కూడా చేయని సభ్యున్ని 'చెల్లించని సభ్యుడు"గా గుర్తిస్తారు. ఎప్పుడూ ఎలాంటి చెల్లింపు చేయని వారిని "వునికిలో లేని సభ్యులు"గా పరిగణిస్తారు)

పైన తెలిపిన లెక్కలు 31-12-1999 నాటికి, ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండు స్కీము 1952 సంబంధించిన సంస్థలు/సభ్యులకు సంబంధించినవి.

ప్రావిడెంట్ ఫండ్ స్కీమ్‌కు సంబంధించిన లెక్కల వర్గీకరణ గత నాలుగు

దశాబ్దాలుగా జరుగుతూ వుంది. పెన్షన్ స్కీము 95కు సంబంధించిన లెక్కల తయారీ, వర్గీకరణ యింకా జరగవలసి వుంది. గత ఐదు దశాబ్దాలపాటు అమలులో వున్న ఇ.పి.ఎఫ్. పరిస్థితే యింత ఘోరంగా వుంటే, పెన్షన్ ఫండు పరిస్థితి ఎలా వుంటుందో వూహించుకోవచ్చు.

6. ప్రస్తుత పథకాల్లో అక్రమ జోక్యం

గత అధ్యాయాల్లో రెండు ప్రధాన సామాజిక భద్రతా పథకాల్లో అంటే ప్రావిడెంట్ ఫండు, పెన్షన్ స్కీముల్లో చోటు చేసుకున్న లోపాలు బలహీనతలు అసంపూర్ణతలను గమనించాం. ఆ పథకాలను యింకా వుపయోగకరంగానే, చాలా మందికి అందుబాటులోనూ వుండేందుకు నిజాయితీగా చర్యలు తీసుకోటానికి బదులు వున్న పథకాల్లో జోక్యం చేసుకొనేందుకు ఎంతో దారుణమైన ఎత్తుగడలకు పాల్పడడం జరుగుతూ ఉంది.

"గత కాలపు సంక్షోభ నివారణ" అనే ప్రపంచబ్యాంకు ప్రచురణ (1994) ప్రక్కదార్లు పట్టించే అలాంటి ఎత్తుగడలకు ప్రేరణ. ఆ ప్రచురణ వృద్ధాప్య పెన్షన్ విధానాలపై (ప్రపంచంలో అన్ని దేశాల్లో) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అవి "జాతీయ వనరులల్లో పెరుగుతూ వున్న వాటా" అని పేర్కొంటూ "ప్రపంచ వృద్ధాపు సవాళ్ళను నిర్మాణాత్మకంగా ఎదుర్కొనే దేశాలకు అనేక ఆధారిత విధానాలను చేపట్టడమే మంచి మార్గం" అని పేర్కొంది. వాటిలోని ముఖ్యాంశాలు:

పేదరికాన్ని తగ్గించేందుకు నిర్బంధ పన్నుల ద్వారా

నిర్బంధ ప్రజా పొదుపు పథకాల ద్వారా

ఎక్కువ రక్షణ అవసరమైన ప్రజలకు ఐచ్ఛికంగా సహాయం ద్వారా

అంటే పథకాల ఆధారిత సామాజిక భీమా, సామాజిక సహాయం పథకాలను ధ్వంసం చేసి, వాటి స్థానాల్లో స్వంత పొదుపు దానిపై వడ్డీ లాంటివి నిలపాలని వుద్దేశం.

<u>ఒయాసిస్ పథకం (ఓల్డ్ ఏజ్ సోషల్ & ఇన్‌కం సెక్యూరిటీ)</u>

ప్రపంచ బ్యాంకు ఆదేశానుసారం, కేంద్ర ప్రభుత్వం ఓ.ఎ.ఎస్.ఐ.ఎస్. అనే పేరుమీద ఒక పథకాన్ని ప్రారంభించింది. (వృద్ధాప్య సామాజిక మరియు ఆదాయ భద్రత) అని దానిపేరు. ఆ పథకాన్ని ఒక నిపుణుల కమిటీ అమలు జరిపింది. ఆ కమిటీకి ఎస్.ఎ. దావె నాయకుడు. ఆ దావె కమిటీ రెండు నివేదికలను– మొదటిది

1-2-1999, రెండవది 11-2-2000 సమర్పించింది. పూర్వ రంగాన్ని గురించి దావె కమిటీ ఈ విధంగా పేర్కొంది.

"సాంప్రదాయింగా, వృద్ధాప్యంలో పెన్షన్ సదుపాయాలు, సామాజిక భద్రత ఏర్పాట్ల ద్వారా ప్రభుత్వాలు, సమాజాలు ఆర్థిక భద్రతను సమకూర్చేవి. పటిష్టమైన పెన్షన్ పద్ధతులు, సామాజిక భద్రతా ఏర్పాట్ల క్రిందికి వస్తాయి. అది వృద్ధాప్య కాలంలో పేదరికాన్ని తగ్గిస్తుంది. అయితే, వృద్ధుల సంఖ్య పెరిగే కొద్దీ పెన్షన్లపై ఆరోగ్య సేవలపై అదే మోతాదులో ప్రభుత్వ ఖర్చు పెరుగుతూ వుంది. వృద్ధాప్య భద్రతపై ప్రభుత్వం ఎక్కువగా ఖర్చు పెట్టడమంటే, మిగతా ప్రధానమైన ప్రజావసరాలపై ప్రభుత్వం చేసే ఖర్చు తగ్గుతుంది. ప్రభుత్వ ధనం తీవ్రంగా తరిగిపోతుంది"

ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల కోసం స్పష్టమైన సిఫార్సులను చేయవలసినదిగా దావే కమిటీని ఆదేశించింది. ఆ సిఫార్సులు ఎలా వుండాలంటే, ప్రతి యువకుడు, యువతి తను పనిచేసే కాలంలోనే వృద్ధాప్యంలో పేదరికం బారి నుండి తప్పించుకొనే నిమిత్తం కొన్ని నిల్వలు సృష్టించుకోవాలి. దావే కమిటీ తన పని అతి తక్కువ సమయంలోనే పూర్తి చేసింది. అందుకోసం కార్మికులను, యజమానులను ఆఖరుకు ప్రభుత్వాన్ని కూడా సంప్రదించలేదు.

ఆ నిపుణుల కమిటీ సిఫార్సులు ప్రధానంగా

1. పౌరులకు, సామాజిక భద్రత విషయంలో ప్రభుత్వ బాధ్యత అనేది (ప్రస్తుత అతికొద్ది బాధ్యతతో సహా) లేకుండా చేయాలి.

2. 'నికృష్ణ జీవనం నడిపే వృద్ధుల' సమస్యలు స్వంత పొదుపు స్వయం సహాయం ద్వారా వ్యక్తిగత రిటైర్‌మెంటు అకౌంటు పద్ధతి ద్వారానే తీర్చుకోవాలి.

3. కార్మికుల పొదుపు మొత్తాలను కార్పొరేటు బాండ్లలో దేశవిదేశీ షేర్ల మార్కెట్‌లో పెట్టుబడిగా పెట్టాలి.

4. ప్రస్తుతం అమలులో వున్న పెన్షన్ పథకాలను పునర్నిర్మాణం చేసి కార్మికులే తమ నిధులను జమచేసి వాటిని ప్రైవేటు మేనేజిమెంటుతో నడపాలి. అలాంటి పథకాలను నిర్వహించేందుకు అయిన మొత్తం ఖర్చును కార్మికులే భరించాలి.

ఇలాంటి పథకాలు ఆలోచనలన్నీ, ప్రపంచబ్యాంకు యొక్క స్వేచ్ఛా మార్కెట్

ఆర్థిక విధానం ద్వారా కలిగినప్రేరణ అని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.

<u>ప్రతికూల మార్పుల బాటలో</u>

ప్రస్తుతం వున్న, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, ఇ.పి.ఎఫ్. సభ్యులు, పి.పి.ఎఫ్. సభ్యుల పెన్షన్ పథకాలన్నీ భరించరానివనీ, ఖర్చుతో కూడినవని దావె కమిటీ పేర్కొంది. ప్రస్తుతం అమలులో వున్న పథకాలలో జోక్యం చేసుకొనే విధంగా కొన్ని ప్రతిపాదనలను చేసింది.

ఆ కమిటీ సిఫార్సు చేసిన కొన్ని చర్యలు :-

ఎ) ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండు నుండి పూర్తికాలం ముగిసేలోపల ఎలాంటి ఉపసంహరణ (విత్‌డ్రాయల్స్)ను అనుమతించరాదు.

బి) ఇ.పి.ఎఫ్. లబ్ధిదార్లను వ్యక్తిగత, రిటైర్మెంటు అకౌంటు విధానం వైపు మళ్ళించాలి.

సి) మినహాయింపు పొందిన సంస్థలను, ప్రావిడెంట్ ఫండు నిర్వహణ పని నుండి తప్పించి వుద్యోగులను వ్యక్తిగత అకౌంటు పద్ధతికి మార్చాలి.

డి) ప్రస్తుతం 8.33 శాతంగా వున్న ఇ.పి.ఎఫ్. పెన్షన్ చెల్లింపు 10 శాతానికి పెంచాలి.

ఇ) ఇ.పి.ఎఫ్.95కు ప్రభుత్వం చెల్లించే 1.16% నిధిని వాపసు తీసుకోవాలి.

ఎఫ్) పెట్టుబడి మార్గదర్శక సూత్రాలను సరళీకరించి ఆ నిధులను కార్పొరేట్ బాండ్లలోనూ, షేర్ మార్కెట్లలోనూ పెట్టుబడిగా పెట్టాలి.

జి) ఇ.పి.ఎఫ్. సంస్థ కార్యక్రమాల నిర్వహణకు వేరే మార్గాలను చూడాలి.

హెచ్) ప్రస్తుతం వున్న పబ్లిక్ ప్రావిడెంట్ ఫండు పథకాన్ని నిలుపుదల చేయాలి.

ఐ) కొత్త పబ్లిక్ ప్రావిడెంట్ ఫండు పథకాన్ని ప్రవేశపెట్టి, చిన్నతరహా పొదుపు పత్రాలతో విడదీసి, 60 సంవత్సరాల వయస్సు సమయంలోనే వాపసు తీసుకొనే నిబంధనలను ఏర్పాటు చేయాలి.

జె) ప్రభుత్వ పెన్షన్ పథకాలకు వుద్యోగులే పూర్తిగాచెల్లించే నిధులతోనే అమలు జరిపేటట్లు చేయాలి.

కె) ప్రావిడెంట్ ఫండు నుండి పూర్తి కాలపు గడువు ముందే వాపసు తీసుకొనేందుకు

2 లక్షలు, ఆపైన జమ అయి వుండాలి. అందులో 33 శాతం మాత్రమే వాపసు తీసుకోవచ్చు. అదీ సర్వీసు కాలంలో మూడు లేక అంతకు తక్కువ సార్లు మాత్రమే తీసుకోవాలి. ఇదొక యేహ్యమైన నిబంధన.

ఎల్.) పై విధంగా వాపసు తీసుకున్న మొత్తంపై 10 శాతం అపరాధ రుసుం వసూలు చేయాలి.

ఎం.) అన్ని పథకాల్లోనూ, ప్రావిడెంట్ ఫండు జమలపై పన్ను మినహాయింపు పరిధి సంవత్సరంలో 60,000 రూ॥ వరకు వుండాలి.

ఈ ప్రాజెక్ట్ ఓ.ఎ.ఎస్.ఐ.ఎస్. నివేదికలోని సిఫార్సులన్నింటిని, ఇ.పి.ఎఫ్. సంస్థ ట్రస్టీల కేంద్ర మండలి నిరాకరించింది. అయితే అంతటితో అయిపోలేదు. కేంద్ర సామాజిక న్యాయ మంత్రి మేనకాగాంధీ, కార్మిక మంత్రిత్వ శాఖ మద్దతుతో 6-3-2000 నాడు రాజ్యసభలో యీ విధంగా లిఖిత పూర్వక సమాధానమిచ్చారు:

"దేవె కమిటీ సిఫార్సులను ప్రభుత్వం పున: పరిశీలిస్తూ వుంది. ఈ విషయంలో ఎలాంటి అంతిమ నిర్ణయం చేయలేదు"

ప్రభుత్వ వుద్యోగుల విషయంలో కూడా ఈ "విధాన సలహాదార్లు" హెచ్చరిస్తున్నారు. పెన్షన్ భారం, ఆర్థిక టైమ్ బాంబ్‌గా మారవచ్చు. కేంద్ర ప్రభుత్వం పెట్టే పెన్షన్ ఖర్చు 1990-91లో 3363.38 లక్షల రూపాయలు 1998-99 నాటికి 16427.94 లక్షల రూపాయలకు పెరిగింది. పెన్షన్‌దార్లు 1990 నుండి 1997 మధ్య 27.33 లక్షల నుండి 36.57 లక్షలకు పెరిగారు. ఇక్కడ కూడా, లాభ నిర్వచనా భావం నుండి చెల్లింపు నిర్వచనా భావం వైపు మారింది. ప్రభుత్వ వుద్యోగులు కూడా తమ పెన్షన్ పథకానికి ధర చెల్లించే రోజు రావచ్చు!

7. ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం (ఇ.ఎస్.ఐ.)

దేశ స్వాతంత్ర్యానికి ముందే, సామాజిక భద్రతా చర్యల్లో భాగంగా ఆరోగ్య బీమాపై చట్టాన్ని ప్రవేశపెట్టాలనే తలంపు వుండేది. బ్రిటిష్ ప్రభుత్వం 1943 మార్చిలో అదర్కార్ కమిటీని నియమించి, దేశంలోని పారిశ్రామిక కార్మికులకు ఆరోగ్య బీమాను అందించే విషయంపై నివేదిక సమర్పించాల్సిందిగా కోరింది. ఆ కమిటీ తన నివేదికను 1944 ఆగస్టు 15న సమర్పించింది. అందులో:

ఆరోగ్య భీమా పథకం కింద అందించే ఆరోగ్య సేవలు పూర్తిగా ఇన్సూరెన్స్ సంస్థ అధీనంలో మాత్రమే వుండాలి. బయటి ఆధిపత్యానికిగాని, రాష్ట్ర ప్రభుత్వాలకుగాని వొప్పజెప్పకూడదు.

వైద్య సేవలు సరియైన, నమ్మదగిన అవిభాజ్యపథకం కింద మాత్రమే పొందాలి. అలాంటి సంస్థయొక్క ప్రత్యక్ష అదుపులో వుంటేనే తగిన చర్యలు ద్వారా అనారోగ్యాల రేటును, మరణాలను తగ్గించేందుకు వీలవుతుంది.

పారిశ్రామిక వైద్యాన్ని అభివృద్ధి చేయడం, వైద్య సేవలను ఆ విధంగా వ్యవస్థాపరం చేయడం ద్వారానేసాధ్యమవుతుంది.

ఈనాటికీ, పై ప్రాథమిక సూత్రాలు చెల్లుబాటవుతాయి.

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు చట్టం పరిణామ క్రమం

1944లో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్, 1945లో స్టాండింగ్ లేబర్ కమిటీలు అదర్కార్ కమిటీ నివేదికను పరిశీలించాయి. అయితే కేంద్ర ప్రభుత్వం, అదర్కార్ ప్రణాళికను పరిశీలించేందుకు యిద్దరు అంతర్జాతీయ కార్మిక సంస్థ నిపుణులను, స్టాక్, రావ్‌లను ఆహ్వానించింది. ప్రతిపాదిత ఆరోగ్య బీమా పథకం క్రింద వైద్యసౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో వుంచాలని వారు సలహా యిచ్చారు. వైద్య బీమా సంస్థ ఒక ప్రత్యేక వైద్య సంస్థను ఏర్పాటు చేయడం కష్టమని వారు భావించారు.

ఐ.ఎల్.ఒ. నిపుణుల సలహాల మేరకు, కేంద్ర ప్రభుత్వం అదర్కార్ ప్రణాళికను సవరించి "ఆరోగ్య బీమా, ప్రసూతి సౌకర్యాలు, వుద్యోగ నిర్వహణలో గాయాలు, వాటిపై సమైక్య సామాజిక భద్రతా పథకాన్ని ప్రచురించింది. "కార్మికుల ప్రభుత్వ బీమా బిల్లు"ను 1946 వనంబర్ 6న శాసనసభలో ప్రవేశపెట్టింది. అదే స్వాతంత్ర్యం తర్వాత ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ చట్టం 1948గా మారింది.

ఇ.ఎస్.ఐ. పథకం-అమలు

అయితే, యీ ఇ.ఎస్.ఐ. పథకాన్ని 24.2.1952 నుండి మాత్రమే అమలు జరిపారు. అదీ రెండు కేంద్రాల్లోనే, అవి కాన్పూరు, ఢిల్లీ.

ఇ.ఎస్.ఐ. చట్టంలోని నిబంధనల ప్రకారం, ఆ పథకాన్ని అన్ని తరగతులు అంటే, పారిశ్రామిక, వ్యాపార, వ్యవసాయ, ఫ్యాక్టరీలకు పొడిగించవచ్చు. అయితే చాలా కాలం వరకు అది ఫ్యాక్టరీలకే పరిమితమై వుండేది. చాలా కాలం తర్వాత

దాన్ని షాపులు, హోటళ్లు, సినిమాలు, రవాణా సంస్థలు, పత్రికా సంస్థలకు పొడిగించారు. వాటిల్లో కనీసం 20 మంది వుద్యోగులు వుండవలసిన అవసరం వుంది. ఇది జరిగింది మే 1990 ముందు. అప్పటి నుండి పరిస్థితి యథాతథంగా వుంది.

ఉద్యోగుల అనారోగ్యం, ప్రసూతి, గాయాలకు గురైనపుడు, యింకా యితరత్రా అలాంటి వాటికి సంబంధించిన వాటికన్నీ, కొన్ని సౌకర్యాలను కలిగించేందుకుగాను ఇ.ఎస్.ఐ. చట్టం 1948 అమలులోకి వచ్చింది. 1952లో యీ పథకాన్ని అమలు జరిపినప్పుడు 1.2 లక్షల వుద్యోగులకు వర్తింపచేయడమైంది. 31 మార్చి 1999 నాటికి వారి సంఖ్య 91 లక్షలకు పెరిగింది. పైగా అది దేశంలోని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత రాష్ట్రాలకు పొడిగింపబడింది. కార్పొరేషన్ విధించిన ప్రమాణాల్లో వైద్యసౌకర్య నిర్వహణ ఖర్చు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. అయితే, అత్యధిక రాష్ట్రాల్లో పరిస్థితి దారుణంగా వుంది.

ఈ ఇ.ఎస్.ఐ. పథకం ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సు కార్పొరేషన్‌చే నడుపబడుతూ వుంది. అందులో యజమానులు, ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, వైద్యరంగం, పార్లమెంటు, వీటి ప్రతినిధులు సభ్యులుగా వుంటారు.

ఈ పథకానికి నిధులను యజమానులు, కార్మికులు సమకూర్చుతారు. ప్రతి కార్మికుని వేతనంలో 4.75%తో సమానమైన మొత్తాన్ని యజమాని, తన వేతనంలో 1.75 శాతం కార్మికుడు చెల్లిస్తారు.

వైద్య సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చులో 12.5 శాతం భరిస్తాయి. వారివారి వంతు గరిష్ట మొత్తాన్ని కార్పొరేషన్ అప్పుడప్పుడు నిర్ణయిస్తుంది.

ఈ పథకం అందించే పలురకాల భద్రతా సహాయాన్ని రెండు ప్రధాన తరగతులుగా విభజించవచ్చు.

1. వైద్య సంరక్షణ

2. నగదు సౌకర్యాలు. ఇవి అనారోగ్యం/ ప్రసూతి/ వికలాంగం/ అంత్యక్రియల ఖర్చులు, పునరావాస అలవెన్సులు.

<u>కఠినమైన ప్రభుత్వ నియంత్రణ</u>

ఇ.ఎస్.ఐ. కార్పొరేషన్ స్వయం ప్రతిపత్తి సంస్థ అని లెఖ్ఖ. కాని వుద్యోగులను

అధికార్లను నియమించేందుకు, వారి జీత భత్యాలను, పని నిబంధనలను, ప్రమోషన్ అవకాశాలు మొదలగు వాటికన్నింటికి కేంద్ర ప్రభుత్వ అనుమతి కావలసి వుంది.

1984 వరకు, ఫ్యాక్టరీలు/సంస్థలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ అంశాలపై నిబంధనలను చేసేందుకు, భీమా క్రిందికి వచ్చిన వారిని నమోదు చేసుకొనేందుకు, చెల్లింపులు వసూలు చేసుకొనేందుకు, మెడికల్ సర్టిఫికేషన్, సదుపాయాలను ఇచ్చేందుకు మెడికల్ బోర్డులను మెడికల్ అప్పీలు ట్రిబ్యునల్‌లను నియమించేందుకు, యజమానులు నిర్వహించవలసిన రిజిష్టర్లను రికార్డులను నిర్ణయించేందుకు గల అధికారాలు ఇ.ఎస్.ఐ. కార్పొరేషన్‌కు వుండేవి. అయితే 1984లో ప్రభుత్వం చట్టాన్ని సవరించి ఆ కర్తవ్యాలన్నీ కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే జరగాలనే నిబంధన చేర్చింది. అంటే నిర్ణయాలను తీసుకొనే సంస్థ నుండి, ఇ.ఎస్.ఐ.సి. కేవలం సిఫార్సులు చేసే ఒక సంస్థగా మారింది.

అన్ని విషయాల్లోనూ తనకు పూర్తి కంట్రోలు వుంచుకుంటూనే, తన బడ్జెట్ లోట్లను పూడ్చేందుకు ఇ.ఎస్.ఐ. పథకం నిధులను వాడుకుంటూ వుంది. ఒక్కపైసాను కూడా ఆ పథకం అమలుకు ఖర్చు పెట్టడం లేదు.

<u>1998-99 సంవత్సరాంతానికి ఇ.ఎస్.ఐ. పథకం పనితీరు యీ విధంగా వుంది</u>

పథకం క్రింద వున్న రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలు -22

(పథకం క్రిందికి రాని రాష్ట్రాలు - నాగాలాండ్, త్రిపుర, మణిపూర్, అరుణాచలప్రదేశ్, సిక్కిం, మిజోరాం, అండమాన్ & నికోబార్, దామన్ & దయ్యు, లక్ష ద్వీప్, దాద్రా & నగర్ హవేలి)

22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో స్కీము అమలులో వున్నప్పటికీ కేవలం 642పారిశ్రామిక కేంద్రాల్లోకే అది వర్తిస్తుంది. అందులో 80 లక్షల కార్మికులున్నారు.

<u>పథకం వర్తించే కార్మికుల సంఖ్య తరుగుదల</u>

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ పథకంలో మాదిరి యీ ఇ.ఎస్.ఐ. పథకంలో కూడా కార్మికుల సంఖ్య తగ్గుతూ వచ్చింది.

పథకం క్రింద చేరిన మొత్తం కార్మికుల సంఖ్య	31-3-1998 నాటికి	31-3-1999 నాటికి	తరుగుదల
కుటుంబ యూనిట్లు	84,61,900	80,85,200	2,76,700